RNI TGTEL/25/A5065

నిజం రాసే ధైర్యం ఉందా?
అయితే
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా, నిజం కోసం మాతో కలవండి.
vaarthasandhya@gmail.com

www.vaarthasandhya.in
epaper.vaarthasandhya.in
7396122101,9951751662

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి epaper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 26 బుధవారం 07 - 01 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

## భవిష్యత్‌ను నిర్దేశించేదే
# రైజింగ్ 2047

- శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కఠినమైన లక్ష్యలు నిర్దేశించుకుని ప్రభుత్వం ముందుకెళ్తున్నాం
- క్యూర్, ప్యూర్, రేర్ లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుంది
- కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్న భట్టి
- మనం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వద్ద ఉన్నాం
- 1.2ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామన్న నిపుణులు
- భవిష్యత్‌తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించడం మన బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు



**వార్త సంధ్య, హైదరాబాద్, జనవరి 06 :** మన పిల్లల భవిష్యత్‌ను నిర్దేశించేదే తెలంగాణ రైజింగ్-2047 అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మనం కీలమైన మలుపు 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వద్ద ఉన్నామని అన్నారు. 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని నిపుణులు చెబుతున్నారని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణకు భారీగా స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని కఠినమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్తున్నట్లు తెలిపారు. క్యూర్, ప్యూర్, రేర్ అనే లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలంగాణ రైజింగ్ 2047పై చర్చించాలని - మిగతా 2 లో

## టిక్కెట్ల కోసం
# నా వద్దకు ఎవరూ రావొద్దు

- కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- మున్సిపల్ ఎన్నికల ప్రచారాని తనను పిలవొద్దన్న జగ్గారెడ్డి
- భవిష్యత్తులో ఎమ్మెల్యే కానున్న నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని సూచించారు
- అధికారంలో ఉన్నామని పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని చూడవద్దని సూచన
- ఆమె గెలుపు కోసం చేసే వాగ్ధానాలన్నీ తానే నెరవేరుస్తానని భరోసా



**వార్త సంధ్య, హైదరాబాద్, జనవరి 06 :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావొద్దని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవొద్దని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే కానున్న నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని సూచించారు. జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు విశ్వసిస్తారని ఆయన అన్నారు. ఆమె గెలుపు కోసం చేసే వాగ్ధానాలన్నీ తానే నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు. తన జీవితంలో తాను పోలీసులను ఎదిరించి రాజకీయం - మిగతా 2 లో

## సీనియర్లను తొక్కేసి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అసెంబ్లీలో, బయటా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు
- రేవంత్ రెడ్డిని భార్య గీతమ్మ కట్టేయాలి
- రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని ఎద్దేవా
- బీఆర్ఎస్ కు కడియం శ్రీహరి ద్రోహం చేశారన్న కేటీఆర్


2 లో

## యూపీలో
# 2.8 కోట్ల ఓట్ల తొలగింపు

- ఉత్తర్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ
- వివిధ కారణాలతో 2.8 కోట్ల ఓట్ల తొలగింపు
- 15.44 కోట్ల నుంచి ఎస్ఐఆర్ తర్వాత 12.56కోట్లకు తగ్గిన ఓటర్లు
- శాశ్వత వలస, మరణాలు, ఒకటి కంటే ఎక్కువ చోట రిజిస్ట్రేషన్ల ఓటర్ల తొలగింత
- అభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సమర్పించవచ్చన్న అధికారులు



**వార్త సంధ్య, ఉత్తరప్రదేశ్, జనవరి 06 :** ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. మొత్తం 15.44 కోట్ల మంది ఓటర్లలో 2.8 కోట్ల మంది ఓటర్లను తొలగించినట్లు ఈసీ తెలిపింది. శాశ్వతంగా వలసపోయిన వారు, మరణించిన వారు, బహుళ రిజిస్ట్రేషన్లు వంటి కారణాల వల్ల ఈ తొలగింపులు జరిగాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. ప్రస్తుతం 12.55 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితాలో కొనసాగించినట్లు ఆయన వెల్లడించారు. తొలగించిన 2.89 కోట్ల మందిలో 46 లక్షల మంది మరణించారని, 2.17 కోట్ల మంది ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లారని, 25.47 - మిగతా 2 లో

## సినీ నటుడు విజయ్‌కు
# సీబీఐ నోటీసులు


2 లో

- కరూర్ తొక్కిసలాట ఘటనలో విజయ్‌కు సీబీఐ నోటీసులు
- ఈ నెల 12న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న సీబీఐ
- ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలన్న సీబీఐ
- కరూర్ తొక్కిసలాట దుర్ఘటనలో 41 మంది మృతి

## జ్యోతి యర్రాజీకి రూ.30 లక్షలు ఆర్థిక సాయం

- అండగా ఉంటామని మంత్రి లోకేశ్ హామీ
- ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో 12.96 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరి సరికొత్త చాంఫియన్‌షిప్ రికార్డు
- వచ్చే ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్న మంత్రి లోకేశ్
- అన్ని విధాలా తాము అండగా నిలుస్తామని లోకేశ్ హామీ
- కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు




**వార్త సంధ్య, అమరావతి, జనవరి 06 :** దక్షిణ కొరియాలోని గుమి వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో స్వర్ణ పతకం గెలిచిన విశాఖకు చెందిన స్టార్ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజీ కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో 12.96 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరి సరికొత్త చాంఫియన్‌షిప్ రికార్డు - మిగతా 2 లో

## కోనసీమలో ఓఎన్జీసీ
# గ్యాస్ బ్లోఅవుట్

- ఇంకా అదుపులోకి రాని మంటలు
- కోనసీమ జిల్లా ఇరుసుమండలో ఓఎన్‌జీసీ బావి బ్లోఅవుట్
- రెండో రోజూ అదుపులోకి రాని మంటలు
- భద్రతా చర్యల్లో భాగంగా 500 కుటుంబాల తరలింపు
- సీఎం, డిప్యూటీ సీఎం పరిస్థితిని సమీక్షిస్తున్నారని తెలిపిన ఎంపీ



**వార్త సంధ్య, అమరావతి, జనవరి 06 :** కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్‌జీసీ బావిలో చెలరేగిన మంటలు రెండో రోజు కూడా అదుపులోకి రాలేదు. సోమవారం మధ్యాహ్నం మోరి-5 బావిలో రిపేర్ పనులు చేస్తుండగా అధిక పీడనంతో గ్యాస్, ముడి చమురు బయటకు చిమ్మి ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనతో సమీప గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. ఓఎన్‌జీసీ సాంకేతిక నిపుణులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అంతర్జాతీయ నిపుణుల - మిగతా 2 లో

## 14వ ఎస్ఐపీబీ సమావేశంలో
# భారీగా పెట్టుబడులకు ఆమోదం

- రూ.19,391 కోట్ల పెట్టుబడులు
- 11,753 ఉద్యోగాల ప్రతిపాదనాలకు ఎస్ఐపీబీ ఆమోదం
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదం
- 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు పచ్చజెండా
- 11 వేల 753 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం
- 2026లోనూ ఉత్సాహంతో పని చేయాలని దిశానిర్దేశం
- ఇప్పటి వరకు రూ. 8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 835,675 మందికి ఉద్యోగ అవకాశాలు
- బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశం



**వార్త సంధ్య, అమరావతి, జనవరి 06 :** పెట్టుబడులకు సంబంధించి 2025వ సంవత్సరంలో టీమ్ వర్క్‌తో ఎలాంటి ఫలితాలు సాధించామో 2026లోను అదే ఉత్సాహంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు, అధికారులకు సూచించారు. సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 14వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో 14 సంస్థలకు చెందిన మరో రూ. 19,391 కోట్ల పెట్టుబడులు, 11,753 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనాలకు ఆమోదం లభించింది. ఇప్పటి వరకు రూ. 8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 835,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. బాపట్ల జిల్లాలో ఆర్ణ కోస్టల్ రిసార్ట్స్ రూ. 187.58 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా 250 ఉద్యోగాలు లభించనున్నాయి. సత్యసాయి జిల్లాలో ఇస్కాన్ రూ. 425.20 కోట్ల పెట్టుబడుల ద్వారా 1035 - మిగతా 2 లో

# సంపాదకీయం

## సామ్రాజ్యవాద దురహంకారం



తన దుందుడుకు చర్యతో, దుష్ట పోకడతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచాన్ని సంక్షోభం ఊబిలోకి నెట్టేశారు. వెనిజులా రాజధాని కారకాస్‌తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో శుక్రవారం అర్ధరాత్రి అమెరికా సైన్యం భీకర దాడులకు దిగి అధ్యక్షుడు నికోలస్ మదురోనూ, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌నూ కళ్లకు గంతలు కట్టి, బేడీలు వేసి అపహరించుకుపోయింది. ఆయన 'మాదకద్రవ్య ఉగ్రవాదానికి' పాల్పడినట్టు తప్పుడు ఆరోపణలు చేసి న్యూయార్క్‌లో బంధించింది. అమెరికా సామ్రాజ్యవాద దురహంకారం ప్రపంచానికి కొత్తగాదు. ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా ఖండ దేశాలు అనేకం దాని వాతబడ్డాయి. కుట్రలు చేసి దేశాధినేతల్ని హతమార్చటం, ప్రజాస్వామ్యం డ్రామాలు నడిపి వ్యవస్థల్ని కూల్చేయటం దానికి మంచినీళ్ల ప్రాయం. నాలుగు దశాబ్దాల నాడు తానే అధికారంలో ప్రతిష్ఠించిన పనామా అధ్యక్షుడు ఆంటోనియో నొరీగాను ఇదేవిధంగా దాడిచేసి అరెస్టు చేసింది. కానీ నొరీగా దాని కీలుబొమ్మ. అమెరికా చర్యల పర్యవసానంగా ఇటీవలి దశాబ్దాల్లో ఇరాక్, లిబియా, అఫ్ఘానిస్తాన్ నెత్తుటి ముద్దలయ్యాయి. ట్రంప్ తాజా చర్య వాటన్నిటినీ తలదన్నింది. వందలాది మంది సీఐఏ ఏజెంట్ల ద్వారా అధ్యక్షుడి భద్రతను చూస్తున్న దళాలను లోబరుచుకుని, అధ్యక్షుణ్ణి భార్యాసమేతంగా అపహరించటం నికృష్టం. ఆయన స్థానంలో తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన డెల్సీ రోడ్రెజ్‌ను 'మదురోను మించిన ప్రారబ్ధం చవిచూడాల్సి వస్తుంద'ని హెచ్చరించటం, ఆమె ఈ అవమానాన్ని దిగమింగు కుని 'కలిసి పనిచేద్దామ'ని స్నేహహస్తం చాచడం ఈ విషాదానికి కొనసాగింపు. దేశాల మధ్య సమస్యలొస్తే శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి సిద్ధపడకుండా ఏకపక్షంగా దాడులకు పాల్పడటం, దేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించి అధినేతను అపహరించటం ఉగ్రవాదం. అలాంటి చర్యలు ప్రపంచ శాంతిని భగ్నం చేస్తాయి. కానీ పాశ్చాత్య దేశాలూ, అమెరికా ప్రధాన స్రవంతి మీడియా ఈ పరిణామాలను సాధారణ విషయంగా చూపే ప్రయత్నం చేస్తున్నాయి. మదురో పెద్ద నియంతంటూ ప్రచారం లంకించుకున్నాయి. ట్రంప్ దరిదాపుల్లోకి రాగల నియంత ప్రపంచంలో ఉంటాడా? చావెజ్ వారసుడిగా 2013లో అధికారంలోకొచ్చిన మదురో నియంత అనటం పచ్చి బూటకం. 2019 ఏప్రిల్‌లో 'తిరుగుబాటు' చేసి అధికారంలోకొచ్చానని ప్రకటించుకున్న గెయిడో సాయుధ బృందం రక్షణలో రాజధాని కారకాస్ వీధుల్లో స్వేచ్ఛగా తిరుగుతున్నా జనం నవ్వుకున్నారు. పోలీసులూ, సైనికులూ అతగాణ్ణి ఏమీ అనలేదు. చివరకు మదురో స్వయంగా పిలిచి నవ్వుతూ తలమీద ఒక్కటిచ్చి పొమ్మన్నారు. వేరే దేశంలో ఎక్కడైనా అది ఉరికంబం ఎక్కేంత తీవ్ర నేరం. కనీసం యావజ్జీవం జైల్లో మగ్గేంత అపరాధం. వెనిజులా ప్రజలు 1999లో హ్యూగో చావెజ్ అధికారంలోకొచ్చాక దశాబ్దాల దారిద్ర్యం నుంచి విముక్తులయ్యారు. ఆయన హయాంలో దారిద్ర్యం ఒక్కసారిగా 70 శాతానికిపైగా తగ్గింది. నిరుద్యోగం సగానికి సగం పడిపోయింది. పెన్షన్లు నాలుగు రెట్లు పెరిగాయి. అక్షరాస్యత వంద శాతానికి చేరుకుంది. విద్య, వైద్యం, ఉపాధి కల్పన, ఆహారభద్రత అక్కడ ప్రాథమిక హక్కులు. దాదాపు వందేళ్లపాటు దేశ సంపదనంతా తరలించుకుపోయిన అమెరికా చమురు కంపెనీలను చావెజ్ స్వాధీనం చేసుకోవటంవల్లే ఇదంతా సాధ్యమైంది. అప్పటినుంచి అమెరికా కడుపుమంట మొదలైంది. అమెరికా ఆంక్షల వల్ల వెనిజులా దీర్ఘకాలంగా సమస్యలకు ఎదురీదుతోంది. ప్రాణావసర మందులు కరువై లక్షమంది ప్రజలు మరణించారు. దారిద్ర్యాన్ని తట్టుకోలేక 80 లక్షల మంది దేశం వదిలిపోయారు. ఇటీవల మదురో చర్యలు వ్యాపార వర్గాల ప్రయోజనాలకు తోడ్పడుతున్నాయన్న విమర్శలున్నాయి. అయితే మదురో చైనా కరెన్సీ యువాన్లలో వాణిజ్యం నెరపడం, చైనా, రష్యా, ఇరాన్‌లతో జతకట్టడం, బ్రిక్స్‌లో చేరేందుకు సంసిద్ధం కావటం అమెరికాను కలవరపరిచాయి. అత్యధిక చమురున్న దేశం ఎదిగేలా కనబడటంతో డాలర్‌ను కాపాడుకోవటానికి అమెరికా ఈ తప్పుడు చర్యకు దిగింది. ఇవాళ వెనిజులా వంతు. రేపు మెక్సికో, క్యూబా, గ్రీన్‌ల్యాండ్... ఏదైనా కావొచ్చు. అందుకే అమెరికా చర్యను ప్రపంచం ముక్తకంఠంతో ఖండించాలి. ఆధునిక కాలంలో అనాగరిక పోకడలు చెల్లబోవని చాటాలి.

# కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఅవుట్

**మొదటిపేజీ తరువాయి –** సహాయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకుని, బావిని చల్లబరిచే పనులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతానికి నీరు, మట్టితో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు రెండు లారీల్లో కూలెంట్ ను తీసుకువస్తున్నారు. దీని సాయంతో మంటలు ఆర్పడంలో పురోగతి కనిపిస్తుందని భావిస్తున్నారు. కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా ఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఇరుసుమండ, మోరి గ్రామాలకు చెందిన సుమారు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అమలాపురం ఎంపీ గంటి హరీశ్ బాలయోగి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని చెప్పారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

# యూపీలో 2.8 కోట్ల ఓట్ల తొలగింపు

**మొదటిపేజీ తరువాయి –** లక్షల మంది ఒకటి కంటే ఎక్కువచోట్ల ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు ఉత్తరప్రదేశ్‌లో 15.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వివిధ కారణాల వల్ల ఓటర్ల తొలగింపుల అనంతరం ఆ సంఖ్య 12.56 కోట్లకు తగ్గింది. ఓటర్లు తమ పేరు ముసాయిదా జాబితాలో ఉందో లేదో యాప్ ద్వారా లేదా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు. ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానాల్లో అభ్యంతరాలను స్వీకరిస్తామని, వాటిని పరిష్కరించిన తర్వాత తుది జాబితాను మార్చి 6న విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

# టిక్కెట్ల కోసం నా వద్దకు ఎవరూ రావొద్దు

**మొదటిపేజీ తరువాయి –** చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకుని తాను ఎప్పుడూ రాజకీయం చేయలేదని అన్నారు. అధికారంలో ఉన్నామని పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని చూడవద్దని అన్నారు. ఈ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం గాంధీ భవన్‌కు వెళ్లి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఇచ్చే హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వాటిని నెరవేర్చే బాధ్యత తనదేనని అన్నారు. ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను ఓడించాలని చూస్తే వారిపై వేటు ఖాయమని హెచ్చరించారు.

# సినీ నటుడు విజయ్‌కు సీబీఐ నోటీసులు



**మొదటిపేజీ తరువాయి –** కరూర్ తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత, ప్రముఖ నటుడు విజయ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 12న ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఈ ఘటనపై సీబీఐ విచారణ కొనసాగుతోంది. గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో విజయ్ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, 60 మంది గాయపడిన విషయం తెలిసిందే. సుమారు 10 వేల మంది సామర్థ్యం కలిగిన సభాస్థలి వద్దకు దాదాపు 30,000 మంది రావడంతో తొక్కిసలాట జరిగింది. అంతేకాకుండా, విజయ్ బహిరంగ సభ వేదిక వద్ద భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించారని, సభకు హాజరైన వారికి సరైన ఆహారం, నీటి వసతులు కల్పించలేదని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీబీఐ ఆయనకు నోటీసులు జారీ చేసింది.

# 14వ ఎస్ఐపీబీ సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదం

**మొదటిపేజీ తరువాయి –** ఉద్యోగాలు, అనంత జిల్లాలో సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్ రూ. 200.82 కోట్ల పెట్టుబడుల ద్వారా 245 ఉద్యోగాలు లభించను న్నాయి. నెల్లూరు జిల్లాలో టాటా పవర్ రూ. 6675 కోట్ల పెట్టుబడుల ద్వారా 1000 ఉద్యోగాలు రానున్నాయి. నంద్యాల జిల్లాలో రామ్ కో సిమెంట్స్ రూ. 1500 కోట్ల పెట్టుబడుల ద్వారా 300 ఉద్యోగాలు లభించనున్నాయి. కడప జిల్లా షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ రూ. 5571 కోట్ల పెట్టుబడుల ద్వారా 5000 ఉద్యోగాలు రానున్నాయి. విజయనగరం జిల్లాలో రాధికా వెజిటబుల్స్ ఆయిల్స్ రూ. 234 కోట్ల పెట్టుబడుల ద్వారా 165 ఉద్యోగాలు, అనకాపల్లి జిల్లాలో రిలయెన్స్ కన్స్యూమర్స్ రూ. 30 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. సూర్యలంక అత్యంత సురక్షితమైన ప్రాంతమన్న సీఎం, బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. 15 కిలోమీటర్ల మేర కాలుష్య రహిత ప్రాంతంగా క్లీన్ బీచ్ ఫ్రంట్ ఉండాలన్నారు. సూర్యలంకతో పాటు సూళ్లూరుపేట వద్ద ఉన్న ద్వీపాలను బీచ్ టూరిజం కింద అభివృద్ధి చేయవచ్చునని సూచించారు. మాల్దీవ్స్ తరహాలో ఐ ల్యాండ్ టూరిజం తయారు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. రాబోయే 15 ఏళ్లలో టూరిజం కార్పోరేషన్‌కు వెయ్యి కోట్ల ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పాపికొండలు-పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవాలు, విశాఖ అరకు ఉత్సవ్, సీ టూ స్కై, ఏపీ ట్రావెల్ మార్ట్‌లను ఘనంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. విశాఖ, అమరావతికి హోటళ్లు, ఆస్పత్రులు, విద్యా సంస్థలు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు మాన్సాస్ ట్రస్ట్ తన భూములను విరాళంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం తెలిపారు. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. వీటి నిర్వహణలో ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. 2025లో అంతా కలిసి టీమ్ వర్క్ చేయటం వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు. విద్యుత్ రంగంలో గొప్పగా పని చేశామని, రూ. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించినట్లు గుర్తు చేశారు. రూ. 4,500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.



2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70 కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. విద్యుత్ రంగంలో అధికారులు చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తిరుపతి ప్రాంతానికి రావాల్సి ఉందన్న ముఖ్యమంత్రి, అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. వివిధ రకాల వెరైటీలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులు గ్లోబల్ మార్కెట్లకు వెళ్లాలని తెలిపారు. వాల్యూ అడిషన్ జరిగితేనే రైతులకు గరిష్ట ప్రయోజనం దక్కుతుందని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారని, భవిష్యత్తులో ఉద్యాన ఉత్పత్తులకు అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావాలన్నారు. పాలసీల అమలు విషయంలో ఎలాంటి డీవియేషన్ ఉండేందుకు వీల్లేదని, అందరికీ సమానంగా అవకాశాలు అందాలన్నారు. కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ సమీపంలో మరింత భూమిని పరిశ్రమల కోసం సిద్ధం చేయాలని సూచించారు. ఎంప్లాయిమెంట్ పోర్టల్ కూడా త్వరలోనే అందుబాటులోకి రావాలని ఆదేశించారు. స్పేస్ సిటీ కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరం అవుతాయన్నారు. మాకవరపాలెం వద్ద ఫుడ్ పార్క్ సహా అల్యూమినియం డౌన్ స్ట్రీమ్ పరిశ్రమలు వచ్చేలా చూడాలని దీని కోసం ఇండస్ట్రియల్ పార్క్ సిద్ధం చేయాలని ముఖ్య మంత్రి వివరించారు. ఎస్ఐపీబీ సమావేశం అనంతరం ముఖ్య మంత్రి ఏపీ ఐటీ ఇన్ఫ్రా పోర్టల్‌ను ప్రారంభించారు. దావోస్ సదస్సుకు వెళ్లి ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగామని, విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగామని వ్యాఖ్యానించారు. గూగుల్ సెంటర్ ఏపీకి తీసుకురావడానికి మంత్రి లోకేశ్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుందన్న సీఎం, ఆ కిక్ కోసం అందరూ పని చేయాలన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నె న్సులో మంచి ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నా యుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, నారా యణ, టీజీ భరత్, కందులు దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయా నంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులుసహా పలువురు హాజరయ్యారు.

# జ్యోతి యర్రాజీకి రూ.30 లక్షలు ఆర్థిక సాయం

**మొదటిపేజీ తరువాయి –** నెలకొల్పిన జ్యోతి యర్రాజీని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అంతర్జాతీయ వేదికపై భారత కీర్తిప్రతిష్టలను పెంచారని ప్రశంసించారు. జ్యోతి యర్రాజీ కుటుంబ యోగ క్షేమాలను మంత్రి నారా లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఇందుకు అన్ని విధాలా తాము అండగా నిలుస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కసి, పట్టుదల వల్లే ఈ స్థాయికి వచ్చారని, భవిష్యత్‌లో దేశం మొత్తం తన వెంట నిలుస్తుందని లోకేశ్ భరోసా ఇచ్చారు. వచ్చే ఏషియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్ సన్నద్ధత కోసం జ్యోతి యర్రాజీకి రూ. 30.35 లక్షల ఆర్థిక సాయాన్ని లోకేశ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు. అదిరే ప్రదర్శనతో ఆసియా అథ్లెటిక్స్‌లో వరుసగా రెండో స్వర్ణం సాధించింది. ఈ సారి ఛాంపియన్‌షిప్ రికార్డుతో గెలవడం విశేషం. 100 మీటర్ల హర్డిల్స్ రేసును జ్యోతి 12.96 సెకన్లలో ముగించి సత్తా చాటుకుంది. 1998లో ఓల్గా షిషిజినా (కజకిస్తాన్)లో, 2011లో సున్ యావీ (చైనా)లో నెలకొల్పిన ఛాంపియన్‌షిప్ రికార్డు (13.04 సెకన్ల)ను తిరగరాసింది. 2023లోనూ జ్యోతి స్వర్ణ పతకాన్ని(13.09) సాధించింది. 100 మీ హర్డిల్స్‌లో వరుసగా రెండు, అంతకంటే ఎక్కువసార్లు పసిడి పతకాలు సాధించిన అయిదో క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ. విశాఖకు చెందిన జ్యోతి యర్రాజీ ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా అంతర్జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. ఇప్పటి వరకు తొమ్మిది సార్లు జాతీయ రికార్డులు




తిరగరాసింది. 20కి పైగా అంతర్జాతీయ పతకాలు సాధించింది. ఇప్పటికే భారత్‌లో వేగంగా పరిగెత్తే మహిళా హర్డ్‌లర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన 2025 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్ 12.96 సెకన్లలో పూర్తి చేసి స్వర్ణం సాధించింది. 13 సెకన్లలోపు దీన్ని సాధించిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించింది. స్టేడియంలో అంతగా ప్రేక్షకులు లేకున్నా ఆమె అద్భుత ప్రదర్శనతో దేశానికే గర్వకారణంగా నిలిచింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో ఆమె పేరు మార్మోగిపోయింది. ఇన్ని రికార్డులు, పతకాలు సాధిస్తున్నా ఇప్పటికీ తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించట్లేదని క్రీడాభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే శనివారం ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్స్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్‌ను గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్, క్రీడాకారిణి బొల్లినేని చంద్రిక కలిశారు. ఇటీవల తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో జరిగిన ఆసియా ఓపెన్ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన ఆమెను మంత్రి అభినందించారు. గతంలో కూడా ఆమె అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించారు. అందులో 2018 ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు కాంస్య పతకాలు సాధించారు. అంతేకాకుండా 2017 కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం వంటివి కూడా కైవసం చేసుకున్నారు.

# మన పిల్లల భవిష్యత్‌ను నిర్దేశించేదే రైజింగ్ 2047

**మొదటిపేజీ తరువాయి –** ప్రతిపక్షాలను కోరుతున్నట్లు చెప్పారు. ఇది రాష్ట్ర, పిల్లల భవిష్యత్‌కు చాలా ముఖ్యమని, 2047పై సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. "మన పిల్లల భవిష్యత్‌ను నిర్దేశించేదే రైజింగ్ 2047. మనం కీలమైన మలుపు వద్ద నిలబడి ఉన్నాం. 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వద్ద ఉన్నాం. 1.2ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని నిపుణులు చెబుతున్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. తెలంగాణకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. కఠినమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రభుత్వం ముందుకెళ్తున్నాం. క్యూర్, ప్యూర్, రేర్ లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుంది. కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. తెలంగాణ రైజింగ్ 2047పై చర్చించాలని ప్రతిపక్షాలను కోరుతున్నా". పూర్వీకులు స్వచ్ఛమైన ప్రకృతిని వారసత్వంగా అందించారని మంత్రి శ్రీధర్‌బాబు శాసన సభలో మాట్లాడారు. రేపటి తరానికి స్వచ్ఛమైన ప్రకృతిని అందజేస్తున్నామా? లేదా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. మనం వారసత్వంగా ఇచ్చిన సంపద వారి ప్రాణాలను కాపాడుతుందా? అని ప్రకృతి ఒకసారి నాశనమైతే తిరిగి తీసుకురాలేమని తెలిపారు. భవిష్యత్‌తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించడం మన బాధ్యత అని స్పష్టం చేశారు. రేపటి తరాల భవిష్యత్, నేల మనుగడ కోసం హిల్ట్‌పాలసీ తీసుకొస్తున్నామని వివరించారు. హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. తమపై బురద చల్లాలని విమర్శలు చేసేవారు ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. హిల్ట్‌పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం నివాసప్రాంతంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారని, నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తామని స్పష్టం చేశారు. జీడిమెట్ల, ఉప్పల్, సనత్‌నగర్, చర్లపల్లి ప్రాంతాలు ఇండస్ట్రియల్ జోన్లుగా ఉండేవని, ఒకప్పుడు జనావాసాలకు దూరంగా ఉండేవని తెలిపారు. 50 ఏళ్లలో హైదరాబాద్ మహానగరంగా విస్తరించిన నేపథ్యంలో ఒకప్పటి నగర శివారు ప్రాంతాలు ప్రస్తుతం రెసిడెన్షియల్ కాలనీస్‌గా మారాయని అన్నారు. ప్రస్తుతం పరిశ్రమలకు పక్కనే అపార్టుమెంట్లు ఉన్నాయని, పరిశ్రమల నుంచే వచ్చే పొగను ప్రత్యక్షంగా పీలుస్తున్నామని శ్రీధర్ బాబు చెప్పారు. పరిశ్రమలు, రెసిడెన్షియల్ ప్రాంతాలకు మధ్య బఫర్‌జోన్లు లేవని, బఫర్‌జోన్లు లేకపోవడం వల్ల ఎల్జీ పాలిమర్స్, భోపాల్ గ్యాస్ దుర్ఘటనలు జరిగినట్లు గుర్తుచేశారు. నగరంలోని భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నాయన్న శ్రీధర్ బాబు పారిశ్రామిక రసాయనాల వల్లే భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు చేరాయని తెలిపారు. ఇప్పటికీ మేల్కొకపోతే హైదరాబాద్ కూడా దిల్లీ లాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు. జీవోఎంఎస్ 19కు సంబ ంధించి లీజ్ ల్యాండ్స్‌పై ప్రభుత్వానికి సర్వాధికారాలు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చిందని శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా ఉండేలా పాలసీ తీసుకువచ్చిందని, స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తామన్నారు. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తల భూములను ప్రభుత్వానివని ప్రచారం చేస్తున్నారని చెప్పారు. హిల్ట్



పాలసీ లీక్‌కావడంపై ప్రభుత్వంలో ఆందోళన ఉందని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. హిల్ట్‌పాలసీకి సంబంధించి వేసిన సబ్‌కమిటీ నిర్ణయాలు బయటపెట్టలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 43,462 జీవోలు దాచిపెట్టిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 19,064 జీవోలు ఇస్తే 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల కోసం కేటాయించిన భూములు, 22 పారిశ్రామికవాడలను అన్యాక్రాంతం చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో అతిప్రమాదకరమై ఐడీఏ బొల్లారంను ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీలో భూములు ఇస్తే చాలా ఉపయోగం ఉంటుందని, పార్మాసిటీ కాకుండా ఫోర్త్ సిటీ చేస్తున్నారని విమర్శించారు.

# సీనియర్లను తొక్కేసి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్

**మొదటిపేజీ తరువాయి –** వరంగల్ జిల్లా జనగామలో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో సీనియర్లను తొక్కేసి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్... అసెంబ్లీలో, బయటా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ తన గన్‌మెన్‌పై కూడా చేయి చేసుకునే స్థాయికి దిగజారారని, ఆయన పరిస్థితి పిచ్చి పట్టినట్లు ఉందని సెటైర్లు వేశారు. రేవంత్ భార్య గీతమ్మ ఆయన్ను కట్టేయాలి, లేకపోతే ఎవరినైనా కరిచే ప్రమాదం ఉందని అన్నారు. సీఎం రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు గోదావరిపై ఉందో, కృష్ణా నదిపై ఉందో... బాక్రానంగల్ ప్రాజెక్టు ఎక్కడ ఉందో కూడా తెలియని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సిగ్గులేని మాటలు, రోత చేతలు తప్ప రాష్ట్రానికి ఏమీ చేయలేదని




దుయ్యబట్టారు. కేసీఆర్‌ను "ఉరి తీయాలి" అని అన్న రేవంత్ మాటలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి తీస్తావా?" అని ప్రశ్నించారు. 70 లక్షల రైతులను మోసం చేసిన రాహుల్ గాంధీని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని "లీడర్" కాదు, కేవలం "రీడర్" అని ఎద్దేవా చేశారు. ఇక్కడి నాయకులు ఏమి రాస్తే అది చదవడమే ఆయన పని అని విమర్శించారు. తాను చదువుకున్న వ్యక్తినని, రేవంత్ చెత్త తిరుగుడు తిరిగినవాడని ఎద్దేవా చేశారు. రేవంత్ మనవడు కూడా ఆయన్ను దేకడని శాపనార్థాలు పెట్టారు. కేసీఆర్ కాలి గోటికి కూడా రేవంత్ సరిపోడని, గతంలో కిరణ్ కుమార్ రెడ్డి లాంటివాళ్లు ఇలాంటి మాటలు మాట్లాడి కాలగర్భంలో కలిసిపోయారని, రేవంత్ పరిస్థితి కూడా అంతేనని హెచ్చరించారు. అసెంబ్లీ ఇప్పుడు గౌరవ సభలా లేదు, కౌరవ సభలా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే ముఖ్యమంత్రికి భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి అర్థరహిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఘాటుగా మాట్లాడారు. కడియం శ్రీహరికి బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి కీలక పాత్ర లేకపోయినా, ఆయనను డిప్యూటీ సీఎం చేశామని చెప్పారు. అయినా ఆయన పార్టీకి ద్రోహం చేసి, కూతురు కోసం రేవంత్ వైపు వెళ్లారని మండిపడ్డారు.

# గ్రామ పంచాయతీలకు 11200 కోట్లు విడుదల చేసినందుకు చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు... వై.వి.బి. రాజేంద్రప్రసాద్.

**పెనమలూరు నియోజకవర్గం, ప్రతినిధి, విశాఖపట్నం(వార్త సంధ్య):** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో విశాఖ నగరంలో వి.జె.ఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించబడింది. ఈ విలేకరుల సమావేశంలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం పోరాటాల ఫలితంగా పల్లె పండుగ మొదటి విడత కింద గ్రామాల అభివృద్ధికి 4600 కోట్లు ,పల్లె పండుగ రెండవ విడత కింద 2600 కోట్లు విడుదల చేసినందుకు. జల్జీవన్ మిషన్ కింద త్రాగు నీటి అవసరాల కోసం వేల కోట్లు నిధులు విడుదల చేసినందుకు.18 నెలల కాలంలోనే 15 వ ఆర్థిక సంఘం నిధులు 4,200 కోట్లను గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులకి, జిల్లా పరిషత్తులకు ఎప్పటికప్పుడు విడుదల చేసినందుకు.వాలంటీర్ వ్యవస్థను రద్దు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ప్రధాని నరేంద్ర మోడీ కి రాజేంద్రప్రసాద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లకు గౌరవ వేతనం పెంచాలని, కొన్ని ప్రాంతాల్లో ఇంకా విడుదల కాకుండా ఉన్న స్టాంప్ డ్యూటీ మరియు ప్రొఫెషనల్ టాక్స్ నిధులను గ్రామపంచాయతీలకు అడ్జస్ట్ చేయాలని, అలాగే పల్లె పండుగ కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ,గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మి ముత్యాల్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు, అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు, అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు బొర్రా నాగరాజు, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్ లు పాల్గొన్నారు.

# గుండాల ఏజెన్సీకి ఫైర్ స్టేషన్ అత్యవసరం

## అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల

**పినపాక, జనవరి 06 (వార్త సంధ్య):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని అత్యంత వెనుకబడిన గుండాల మండలానికి వెంటనే నూతన అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలంగాణ శాసనసభలో ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. శాసనసభలో నూతన ఫైర్ స్టేషన్ల ఏర్పాటు అంశంపై జరిగిన చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండలం ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితులను సభ దృష్టికి తీసుకువచ్చారు. గుండాల మండలం 99 శాతం ఆదివాసీలు నివసించే వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతమని, అభివృద్ధి, మౌలిక వసతుల పరంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల



కేంద్రంలో గానీ, పరిసర గ్రామాల్లో గానీ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ ఇంజిన్ రావడానికి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం గుండాల మండలానికి అత్యంత సమీప ఫైర్ స్టేషన్లు చాలా దూరంలో ఉన్నాయని వివరించిన ఎమ్మెల్యే, ఇల్లందు నుంచి సుమారు 60 కిలోమీటర్లు, జిల్లా కేంద్రం కొత్తగూడెం నుంచి 90 కిలోమీటర్లు, మణుగూరు నుంచి దాదాపు 130 కిలోమీటర్ల దూరం ఉందని సభకు తెలిపారు. ఈ దూరభారం కారణంగా ఫైర్ ఇంజిన్ సంఘటన స్థలానికి చేరుకునేలోపే ఇళ్లు, ఆస్తులు పూర్తిగా కాలి బూడిదవుతున్నాయని, గతంలో ఈ కారణంగా భారీ ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా సంభవించిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గుర్తు చేశారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండల ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా అక్కడ వెంటనే ఒక నూతన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖా మంత్రిని శాసనసభ వేదికగా సవినయంగా, స్పష్టంగా కోరారు. ఏజెన్సీ ప్రాంతాలపై ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను గుర్తించి గుండాల మండలానికి ఫైర్ స్టేషన్ మంజూరుపై తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశార

# గులాబీ జెండా ఎగిరిన చోట అభివృద్ధి ఖాయం

## బానోత్ హరిప్రియ నాయక్

**ఇల్లందు ప్రతినిధి, జనవరి 6 (వార్త సంధ్య):** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 10, 18, 22వ వార్డుల్లో నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గులాబీ జెండా ఎక్కడ ఎగురుతుందో అక్కడే ప్రజలు ఆశించే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహిళలకు రూ.2,500, రైతులకు భరోసా వంటి హామీలు నెరవేరలేదన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబార్,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరిచూరి వెంకటేశ్వర్లు ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కోక్కు సరిత,ఇల్లందు పట్టణ మాజీ వార్డ్ కౌన్సిలర్ తోట లలిత శారద, ఇల్లందు పట్టణ మహిళ ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, కమల్ల భవాని, ఇల్లందు పట్టణ నాయకులు నారపాక వసంతరావు, పాబోలు కిరణ్, కుంటా నవాబ్,దుంపటి కృష్ణయ్య,రాచపల్లి శ్రీను,యువజన నాయకులు నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాలహరికృష్ణ,చాంద్ పాషా, లలిత్ పాసి, సుందరగిరి శీను,పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్, ఈదుల ముత్తయ్య, సత్య గణేష్ పాసి, గబామండ్ల రమేష్ ముజాహిద్ ప్రవీణ్ శరత్ రంజిత్ గరికపాటి సంజీవరావు, ములుగుంద్రు ఉపేందర్ రావు ఎస్.కె.ఇమ్రాన్,బజారు సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# లైసెన్స్ ట్రైనింగ్ సర్వేయర్ల అసెస్మెంట్ పరీక్ష విజయవంతంగా పూర్తి



**జగిత్యాల(వార్త సంధ్య) జనవరి 6 :** జిల్లాలోని ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాలలో లైసెన్స్ ట్రైనింగ్ సర్వేయర్లు శిక్షణలో భాగంగా అసెస్మెంట్ పరీక్షను విజయవంతంగా ముగించుకొని అధ్యాపకుల యొక్క అనుభవాన్ని పంచుకొవడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ సర్వే డిపార్ట్మెంట్ కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే ఏ భూ కార్యాచరణకైనా సర్వేయర్ల యొక్క ప్రాధాన్యత అనేది గొప్పగా సంతరించుకుంటుంది. కావున అందరూ మంచి నేర్పుతో పనిచేయగలరని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ సర్వే డిపార్ట్మెంట్ కిషన్ ప్రసాద్ , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే విఠలావు,దేవరావు, సర్వేయర్లు నరేందర్,ప్రసాద్, ఉమారాణి,కుమారస్వామి, తిరుపతి,మహేందర్, పరమేశ్వర్, లైసెన్సుడ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# నేడు ప్రెస్ క్లబ్,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.

**రాయికల్ జనవరి 06(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలన,యువత చైతన్యం అనే అంశం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు వాసరి రవి,కడ కుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్ తెలిపారు.ఇట్టి కార్యక్రమం నకు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, డీస్పీ రఘుచంధర్ హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

# తహశీల్దార్‌ను సన్మానించిన కొరటికల్ సర్పంచ్ రామలింగయ్య

**మునుగోడు, జనవరి 06:(వార్త సంధ్య) :** మునుగోడు తహశీల్దార్ నేలపట్ల నరేష్‌ను మునుగోడు మండలం కొరటికల్ గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయి, గ్రామ అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందుల అంజయ్య,బొల్లం శ్రీను,వార్డు సభ్యులు దండు లింగయ్య,అద్దంకి రామలింగం,మాలిగ యాదయ్య,అద్దంకి అంజయ్యతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.




# ఎంపీడీవో ను కలిసిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్

– సర్పంచ్ కొమ్మినేని మంజుల-రవీందర్

– ఉప సర్పంచ్ మిడతపల్లి మధుకర్



**వార్త సంధ్య,దంతాలపల్లి జనవరి 6 :** దంతాలపల్లి మండల పరిధిలోని ధాట్ల గ్రామ పంచాయతీ ఎన్నికలలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన కొమ్మినేని మంజుల - రవీందర్ ఉప సర్పంచ్ మిడుతపల్లి మధుకర్ లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలవా తో సన్మానించారు. అనంతరం ఎంపీడీవో విజయ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పాలకవర్గం సభ్యులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఎంపీడీవో విజయ అన్నారు . అనంతరం దాట్ల గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల- రవీందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు ప్రభుత్వం అందించే నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తానని అన్నారు. త్రాగునీరు ఆరోగ్యంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పాటుపడి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు . గ్రామంలోని సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి, ఉప సర్పంచ్ మిడితపల్లి మధుకర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా దివ్యాంగుల పక్షాన అనారోగ్యంతో బాధపడుతున్న రాజన్నను పరామర్శించారు

**సారంగాపూర్ (వార్త సంధ్య) జనవరి 6 :** జగిత్యాల జిల్లా సీనియర్ ధీవ్యాంగ నాయకులు సారంగాపూర్ మండల్లి లక్ష్మీదేవి పల్లకి చెందిన లావుడ్యా రాజన్న పక్షవాతం వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్న రాజన్నను జిల్లా దివ్యాంగుల పక్షాన పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగా సీనియర్ నాయకులు లంకదాసరి శ్రీనివాస్ , అగ్ర్ మహమ్మద్ ఖాన్,నక్క లచ్చన్న, బొలిశెట్టి రాజేష్,సారంగపూర్ మండల వికలాంగుల అధ్యక్షుడు అంజన్న, జక్కుల మల్లయ్య, గణపతి తదితరులు పాల్గొన్నారు.



# చిట్టేల గ్రామంలో రీ సర్వే గ్రామసభ 519 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ



**తిరువూరు జనవరి 06 (వార్త సంధ్య) :** యన్ టి ఆర్ జిల్లా తిరువూరు మండలం చిట్టేల గ్రామంలో రీ సర్వే గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు, తహసిల్దార్ వై. నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో 519 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను అధికారికంగా పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతూ రైతులకు న్యాయం చేస్తోందని గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు.రైతులు ఆనందపడేలా స్పష్టమైన వివరాలతో ముద్రించిన పాస్‌పుస్తకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్.ఎం.పి., పి.ఎం.పి రాష్ట్ర మహాసభలు



**గురజాల, జనవరి 6 వార్త సంధ్య :** ఈ నెల 10వ తేదీ శనివారం ఆర్.ఎం.పి, పి.ఎం.పి రాష్ట్ర మహాసభ జరుగుతున్నదని గురజాల డివిజన్ అధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో మంగళవారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మూడు ఫెడరేషన్ లో సంయుక్తంగా ఏర్పడిన జే.ఏ.సీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభ జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలు బుడంపాడు నేషనల్ హైవే సత్యసాయి ట్రస్ట్ ప్రక్కన ఆదిత్య మెడికల్ హాస్పిటల్ ప్రాంగణంలో జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో ఆర్.ఎం.పీ.లు పీ.ఎం.పీ.లు పాల్గొనాలని ఆయన తెలియజేశారు. ఈ మహాసభకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ జే.ఏ.సీ అధ్యక్షులు పొలిటికల్ బ్యూరో సభ్యులు టి.డి జనార్ధన్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాసరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా లోని సుమారుగా 3000 మంది పైగా ఆర్.ఎం.పి. పి.ఎం.పీ.లు హాజరవుతారని ఆయన తెలియజేశారు.

# డ్రైనేజీ మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం పట్టించుకోని అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు ప్రతినిధి , జనవరి 06 (వార్త సంధ్య):** ఇల్లందు మున్సిపాలిటీ నందు పాత బస్టాండ్ లోని డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయింది. నెలల తరబడి పూడిక తొలగించకపోవడంతో దురుగందం వెదజల్లుతుంది. దీంతో మురికి నీరు కాలువలు ద్వారా ప్రవేశించడానికి వీలు లేకుండా మురికి కుంటల్లా దర్శనం ఇస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు, ఈగలు వృద్ధి చెంది డెంగు వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఇల్లందు మున్సిపాలిటీ అధికారులు డ్రైనేజీలో చెత్తాచెదారం తొలగించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**గురజాల ,జనవరి6 వార్త సంధ్య :** గురజాల పట్టణంలో రెండు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముందుగా శ్రీ పాత పాటమ్మ అమ్మవారి దేవాలయము నుండి బ్రహ్మనాయుడు బొమ్మ వరకు అక్కడ నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలోకి ప్రదర్శనగా వెళ్లారు. ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఐదు టీములు పాల్గొన్నాయి. మొదటి బ్యాచ్ రేపల్లె, వి..ఎస్ భద్రాచలం టీం, రెండవ బ్యాచ్ కాకినాడ వి.ఎస్. నందిగామ మూడవ బ్యాచ్ రేపల్లె వి.ఎస్ బాపట్ల జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బి రవికుమార్ కార్యదర్శి, డి చంద్రశేఖర శర్మ ,ఎం సత్యనారాయణ, కమిషనర్ వై వి. ఎల్. శివనారాయణ రావు సీనియర్ న్యాయవాదులు కెవి నాగార్జున, డివి రాధాకృష్ణమూర్తి, ఏ శ్రీనివాసరావు, బీఎంవి హనుమంతరావు, అర్చకులు సంజీవ కుమార్, కే చంద్రశేఖర శర్మ, ఇ.వి బాలు శర్మ, లక్షణ కుమార్ శర్మ ,సుధాకర్ శర్మ, కే మల్లికార్జున శాస్త్రి, ఏ .కృష్ణ కుమార్, ఎన్. సుబ్రహ్మణ్యం, టి. ఎల్ .ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్యా యత్నం

**జగ్గయ్యపేట జనవరి06 (వార్తసంధ్య ప్రతినిధి) :** మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన వివాహిత మంగళవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది.సమీప బంధువుల సమాచారం ప్రకారం గండ్రాయి గ్రామానికి చెందిన చౌడమ్ జయశ్రీని అదే




ప్రాంతానికి చెందినా దేవరగట్ల గోపి అనే వ్యక్తి గత రెండు రోజులుగా వేధిస్తున్నాడు.దీంతో జయశ్రీ గోపి ఇంటికి వెళ్లి ఎందుకు వేధిస్తున్నావని అడగటంతో గోపి కుటుంబ సభ్యులు కూడా జయశ్రీ పై దాడి చేశారు.దీంతో వెంట తెచ్చుకున్న పురుగుమందు సేవించింది.జయశ్రీ కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండగా విజయవాడ ఆస్పత్రికి తరలించారు.

# అంగరంగ వైభవంగా రంగుల మహోత్సవం

## జగ్గయ్యపేటకు చేరిన తిరుపతమ్మ తల్లి





**జగ్గయ్యపేట జనవరి06 (వార్తా సంధ్య ప్రతినిధి( :** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సనం వైభవంగా కొన సాగింది.సోమవారం ఉదయం ఆలయం నుండి బయలుదేరిన శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మ వారు,పరివార దేవతల ఊరేగింపు ఉత్సవం మంగళవారం మధ్యాహ్నం వరకు జగ్గయ్యపేట లోని రంగుల మంటపాన్ని చేరుకొంది.అమ్మవారు,సహదేవతలకు రంగుల అలంకరణ అనంతరం తిరిగి అమ్మవారు పెనుగంచి ఆలయానికి తరలి వెళ్తారు.అమ్మవారు,సహదేవతలు ఎడ్ల బండ్లపై జగ్గయ్యపేట చేరుకునే సమయంలో మార్గమధ్యంలోని గ్రామాలవారు అమ్మవారికి భక్తి ప్రపత్తులతో స్వాగతం పలికారు.చిల్లకల్లు సెంటర్లో సిఐ వెంకటేశ్వర్లు,పోలీసు సింబ్బంది భక్తి పారవశ్యంతో అమ్మవారి ఊరేగింపు బండి ఎదుట నృత్యాలు చేశారు.స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) అమ్మవారికి ఎదురేగి అమ్మవారి పాదపద్మాలకు శిరసు వంచి భక్తిపూర్వకంగా ఘన స్వాగతం పలికారు.ఈ పవిత్ర ఘడియల్లో వేదమంత్రోచ్చారణల నడుమ, అగ్నిహోత్ర సుగంధ ధూపదీప నైవేద్యాలతో అమ్మవారి ప్రతిమకు విశేష పూజలు, అర్చనలు నిర్వహించి, జగన్మాత కటాక్షంతో ప్రజలకు ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు సిద్ధించాలని ప్రార్థించారు. అమ్మవారి దివ్య అనుగ్రహంతో జగ్గయ్యపేట పట్టణం సర్వకాల సుభిక్షంగా, ధర్మమార్గంలో వెలుగొందాలని సంకల్పించారు.ఈ మహోత్సవంలో భక్తజనసమూహం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.

# ఫైన్ పడుతుందని తెలుసు - ప్రాణం పోతుందనీ తెలుసు

**అయినా 'తలకెక్కించు'కోరు!**

**హెల్మెట్ లేకుండానే రోడ్డెక్కుతున్న ద్విచక్ర వాహనదారులు**

**పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు - గతేడాది 80 లక్షల మందికి ట్రాఫిక్ చలానాల విధింపు**



రోడ్డు ప్రమాదాల్లో చిన్న చిన్న తప్పిదాలే ప్రాణ నష్టాలకు కారణమవుతున్నాయి. ప్రతి పనికి బైక్ బయటికి తీస్తారు కానీ, హెల్మెట్ మాత్రం ధరించరు. ప్రయాణ సమయాల్లో చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఓ నిండు ప్రాణం బలైపోతుంది. హెల్మెట్ ధరించకుండానే రోడ్లపైకి వచ్చేస్తున్నారు. రోడ్డు ఖాళీగా ఉంటే చాలు రయ్ రయ్‌మంటూ దూసుకెళ్తుంటారు. ఇటీవల హైదరాబాద్ మూసారాంబాగ్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల్ని పోలీసులు ఆపి జరిమానా విధిస్తున్నారు. ఈ క్రమంలో హెల్మెట్ ధరించని వాహనదారున్ని ఆపి ఎందుకు హెల్మెట్ పెట్టుకోలేదని ప్రశ్నిస్తే మా ఇళ్లు పక్కనే ఉందని ఒకరు సమాధానం ఇచ్చారు. ఇలానే మరో వాహనదారుడిని ప్రశ్నించగా, మర్చిపోయి వచ్చానంటూ బదులిచ్చాడు. ఇలా శిరస్త్రాణం పెట్టుకోకుండా వాహనంతో రోడ్డెక్కితే ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధిస్తారని తెలుసు. అది ధరించకపోతే పొరపాటున ప్రమాదం జరిగితే తలకు గాయమై ప్రాణాలు పోతాయనీ తెలుసు. అన్నీ తెలిసినా అదే నిర్లక్ష్యం, అదే తప్పులు. దాని ఫలితమే పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు. నగరంలో ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంలో అత్యధికం హెల్మెట్ ధరించకపోవడం వల్లే నమోదవుతున్నాయి. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో 2025లో ఏకంగా 80 లక్షల మంది వాహనదారులకు హెల్మెట్ ధరించకపోవడంతో ఫైన్స్ విధించారు. శిరస్త్రాణం ధరించకపోవడం వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అవగాహన కల్పిస్తున్నా, చాలా మంది వినిపించుకోవడం లేదు. ఏడాది కిందట 3 కమిషనరేట్ల పరిధిలో ప్రమాదాలు 9601 జరగ్గా, అందులో 2275 మంది మృతి చెందారు.

**తూతూమంత్రంగా తనిఖీలు :**

హెల్మెట్ ధరించనందుకు 2024లో 3 కమిషనరేట్ల పరిధిలో 60.38 లక్షల మంది వాహనదారులకు ఫైన్స్ వేశారు. 2025 నాటికి ఈ సంఖ్య దాదాపు 80 లక్షలకు పెరిగింది. ఇలా ఈ స్థాయిలో పెరగడానికి అనేక కారణాలున్నాయి. వాహనదారులు హెల్మెట్ లేకుండా ఇతర నిబంధనలు ఉల్లంఘిస్తే పదే పదే పట్టుబడినప్పుడు లైసెన్సు పాయింట్లలో కోత విధించేందుకు చట్టంలో అవకాశముంది. సరిగా రెండేళ్లలో 12 పాయింట్లు కోతపడితే వారి లైసెన్సు రద్దు చేయవచ్చు. ట్రాఫిక్ సిబ్బంది దాని జోలికిపోకుండా, చలానా విధించి వదిలేస్తున్నారు. ట్రాఫిక్ కెమెరాల ద్వారా చలానా విధిస్తున్నా, ఎక్కువ మంది చెల్లించడం లేదు. గతేడాది సైబరాబాద్‌లో 4,608 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో 803 తీవ్రమైనవి. ఇందులో 53 శాతం ద్విచక్రవాహన ప్రమాదాలే ఎక్కువ. వీటిలో ఏకంగా 449 మంది మరణించారు. అధిక శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే మృత్యువాత పడుతున్నారు. మరి కొందరు కేవలం ట్రాఫిక్ జరిమానాలకు భయపడి నాణ్యత లేని, కాలం చెల్లిన హెల్మెట్‌లు ధరిస్తున్నారు. దీంతో ప్రమాదం జరిగినప్పుడు అవి కనీస రక్షణ సైతం కల్పించలేకపోతున్నాయి.

**హెల్మెట్‌ను కొనేటప్పుడు ఇవి తప్పక పరీక్షించండి :**

నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదు. ప్రభుత్వ ప్రమాణాలకు తగినవి మాత్రమే ఎంచుకోవాలి.

కూల్ ఫైబర్ ఉన్న హెల్మెట్లు, గాలి లోపలకు వెళ్లే వాటిని మాత్రమే తీసుకుంటే ఎలాంటి చెమట పట్టదు. ఉక్కపోతగా అనిపించదు.

తలకు సరిపోయే సైజ్ హెల్మెట్‌ను ఎంపిక చేసుకోవాలి.

చుండ్రు, చర్మ వ్యాధులు ఏవైనా ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

**వాహనదారులూ ఇది గమనించండి :**

హెల్మెట్ ధర ఎక్కువ ఉందని అసలు ఆలోచించొద్దు. ఐఎస్ఐ గుర్తుతో మరింత రక్షణ కల్పిస్తుందా? అనేది పరిశీలించాలి. నాసిరకం, ధర తక్కువ వాటితో ప్రమాదం నుంచి రక్షణ ఉండదు. మామూలు దానికి, నాణ్యమైన వాటికి తేడా రూ.500లోపే ఉంటుంది. హెల్మెట్‌ను పోలీసుల కోసం కాకుండా మీ కోసం ధరించండి. సాధారణంగా కొంతమంది హెల్మెట్‌ను బైక్ అద్దానికో, వెనుక కొక్కేనికో తగిలిస్తుంటారు. అయితే ఇది సరికాదు. హెల్మెట్‌ని కేవలం తలకు మాత్రమే ధరించండి. హెల్మెట్‌ను కేవలం తలకు ధరించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. క్లిప్ పెట్టుకుంటేనే ప్రమాద సమయాల్లో గాయాలు కాకుండా ఉంటాయి. తనిఖీల నుంచి తప్పించుకోవడానికో, గాలి వీస్తుందనో టోపీ తరహా తేలిక వాటిని వినియోగిస్తే ఎలాంటి ఉపయోగం లేదు.

# 'మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం' - వృద్ధుడి నుంచి రూ.10 లక్షలు దోపిడీ

**డిజిటల్ అరెస్ట్ పేరుతో విజయవాడలో సైబర్ మోసం**

**వృద్ధుడి నుంచి రూ.10.7 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు**

**సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బాధితుడు**



దేశంలో రోజురోజుకీ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సైబర్ కేటుగాళ్లు రోజుకో కొత్త ఎత్తుగడతో రెచ్చిపోతున్నారు. మాయమాటలు చెప్పి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల వలలో అమాయక ప్రజలు మోసపోతున్నారు. సామాన్య ప్రజలు దగ్గర నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలను సైతం డిజిటల్ అరెస్టు పేరుతో మభ్యపెడుతున్నారు. తొలుత భారీ లాభాల పేరుతో ఆశ చూపిస్తూ భయభ్రాంతులకు గురి చేసి వారి వద్ద నుంచి డబ్బులు కాజేస్తున్నారు. డిజిటల్ అరెస్టు గురించి ఎన్నిసార్లు హెచ్చరించినా జనాల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. తాజాగా విజయవాడలో డిజిటల్ అరెస్టు పేరుతో వృద్ధుడికి సైబర్ నేరస్థులు టోకరా వేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో భయపెట్టి సుమారు రూ.10 లక్షలకు పైగా దోచుకున్నారు. మనీ ల్యాండరింగ్ కేసులో ఉన్నారంటూ వృద్ధుడికి బెదిరింపులకు పాల్పడ్డారు. ఘటనపై బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. మనీలాండరింగ్ కేసులో ఉన్నారంటూ బెదిరించి వృద్ధుడికి 10.7లక్షలు టోకరా వేశారు సైబర్ నేరగాళ్లు. విజయవాడలోని నున్న రాజీవ్ నగర్‌కు చెందిన 73 ఏళ్ల వృద్ధుడికి గత నెల 16న టెలికాం డిపార్ట్‌మెంట్ నుంచి అంటూ ఫోన్ వచ్చింది. మీ ఆధార్ కార్డు, ఫోన్ నంబరును సైబర్ నేరంలో ఉపయోగించారని సదఖత్‌ఖాన్ అనే నిందితుడితో కలిసి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని మిమ్మల్ని అరెస్ట్ చేస్తామంటూ సైబర్ చోరులు భయపెట్టారు. న్యాయపరమైన చిక్కులను ఎదుర్కోవాలని బెదిరించారు. ఇదంతా జరిగేందుకు కొంత డబ్బు జమ చేయాలని, కేసు విచారణ పూర్తయిన తర్వాత సొమ్ము వెనక్కి పంపిస్తామనడంతో వృద్ధుడు వారి మాటలు నమ్మారు. మొదటి విడతలో రూ.8 లక్షలు పంపారు. కేసు దర్యాప్తు నిమిత్తం మరో రూ.2.7 లక్షలు పంపాలని చెబితే అలాగే చేశారు. కానీ ఎంతకీ డబ్బు తిరిగి రాకపోవడంతో మోసపోయినట్లు వృద్ధుడు గుర్తించారు. న్యాయం చేయాలంటూ ఈనెల 2న సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. గతంలో ఇదే తరహా కేసులో 'సదఖత్‌ఖాన్ పేరు చెప్పి నేరగాళ్లు డబ్బులు కొట్టేశారు. గతేడాది ఆగస్టు 19న పటమటకు చెందిన ఒక విశ్రాంత ఉద్యోగి (66)ని సైబర్ కేటుగాళ్లు భయపెట్టారు. ఆధార్ కార్డు, ఫోన్ నంబరుతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని అరెస్టు చేస్తున్నామని భయపెట్టారు. దీంతో విశ్రాంత ఉద్యోగి భయపడిపోయాడు. వెంటనే సైబర్ నేరగాళ్లు చెప్పిన ఖాతాలకు రూ.50.7 లక్షలు నగదును పంపించేశారు. దీనిపై సెప్టెంబరు నెలలో సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు ఇటీవలే అమాయకులు, నిరుద్యోగులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి ఆ వివరాలను చట్ట విరుద్ధ లావాదేవీల కోసం వాటిని ఫిలిప్పీన్స్‌కు పంపిస్తున్న విజయవాడకు చెందిన ముఠాను సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. తొలుత ఈ ముఠా కరెంటు ఖాతా తెరిస్తే డబ్బులు ఇస్తామని ఆశ చూపిస్తున్నారు. ఆ తర్వాత బ్యాంకు ఎకౌంట్లు సేకరిస్తున్నారు. ఈ ముఠాలోని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన అనుమానితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో కృష్ణారెడ్డి, అతని భార్య సౌభాగ్యలక్ష్మి, సూర్యలను పోలీసులు అరెస్టు చేశారు. కీలక నిందితురాలైన పార్వతి ఇంకా అరెస్టు కావాల్సి ఉంది. ఈ కేసులో ఇంకా కొంతమంది ప్రమేయం ఉందని తేలింది. ఈ ముఠా మొత్తం 199 ఖాతాలు తెరిపించాయి. వాటిలో 36 ఖాతాల నుంచి 56 మోసాలకు సంబంధించి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.

# పోలవరం-నల్లమలసాగర్‌పై సుప్రీంకోర్టులో విచారణ

**తెలంగాణ రిట్ పిటిషన్‌పై సందేహాలు**

**పిటిషన్‌కు విచారణ అర్హతేలేదని వాదించిన ఆంధ్రప్రదేశ్**

**సివిల్ సూట్ వేసుకోవాలని తెలంగాణకు ధర్మాసనం సూచన**

**తదుపరి విచారణను ఈనెల 12వ తేదీకి వాయిదా వేసిన సుప్రీంకోర్టు**



పోలవరం-నల్లమలసాగర్‌పై తెలంగాణ దాఖలు చేసిన రిట్ పిటిషన్ విచారణ అర్హతపై సుప్రీంకోర్టు సందేహాలు వ్యక్తంచేసింది. పిటిషన్‌కు విచారణ అర్హతేలేదని ఆంధ్రప్రదేశ్ వాదించగా సివిల్ సూట్ వేసుకోవాలని తెలంగాణకు ధర్మాసనం సూచించింది. ఈ మేరకు నిర్ణయం తీసుకునేందుకు గడువు కావాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణ 12వ తేదీకి వాయిదా వేసింది. జలవివాదాలపై ఇరు రాష్ట్రాలూ మధ్యవర్తిత్వాన్ని పరిశీలించాలన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలవడాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గోదావరి ట్రైబ్యునల్ జరిపిన నీటి కేటాయింపుల్లో రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 968, ఏపీకి 484.5 టీఎంసీల వాటా దక్కుతుందన్నారు. 484.5 టీఎంసీలకు మించి వరద జలాల పేరుతో మరో 200 టీఎంసీలను అదనంగా తరలించే యత్నాలను ఏపీ మొదలుపెట్టిందని వివరించారు. సీడబ్ల్యూసీ అనుమతి లేకుండానే డీపీఆర్ తయారీకి టెండర్లు పిలిచిందన్నారు. సమస్యపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం జనవరి 2న ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసిందని కమిటీ నివేదిక వచ్చేవరకైనా ఆంధ్రప్రదేశ్ చర్యలపై స్టే విధించాలని సింఘ్వీ కోరారు. సింఘ్వీ వాదనలను ఆంధ్రప్రదేశ్ తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ తోసిపుచ్చారు. అంతర్గత అవసరాల కోసం 3 నెలలు ముందుగా ప్రాజెక్టు నివేదికను తయారు చేసుకుంటే వారికి అభ్యంతరమెందుకని అడిగారు. కరవుపీడిత ప్రాంతాలకు వరద జలాలను తీసుకెళ్లాలనుకుంటున్నామని తెలంగాణ నీటిని తాము తీసుకోవడం లేదని రోహత్గీ వాదించారు. నదీ పరీవాహక ప్రాంతంలో దిగువనున్న ఏపీకి వరద నీటిని వాడుకొనే హక్కు ఉంటుందన్నారు. సింఘ్వీ కోర్టుకు సమర్పించిన నోట్ సరిగా లేదని మరో న్యాయవాది జైదీప్ గుప్తా చెప్పారు. పోలవరం, పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టులు వేర్వేరని కానీ రెండింటినీ కలిపి చూపుతున్నారని తెలిపారు. ఈ అంశం సీడబ్ల్యూసీ పరిశీలనలో ఉందని దానికి ఆమోదముద్ర వేసేవరకూ డీపీఆర్ సమర్పించలేమని తెలిపారు. ఏపీ దరఖాస్తును సీడబ్ల్యూసీ తిరస్కరించిందని తెలంగాణ అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి చెప్పగా అది అవాస్తవమని జైదీప్ గుప్తా వాదించారు. ఈ దశలో జోక్యం చేసుకున్న సీజేఐ అంతర్రాష్ట్ర జలవివాదానికి సంబంధించిన కేసులో తెలంగాణ సర్కార్ ఆర్టికల్ 32 కింద రిట్ పిటిషన్ దాఖలు చేయడాన్ని ప్రశ్నించారు. రిట్ పిటిషన్ దాఖలు చేయొచ్చా? లేక సూట్ దాఖలు చేయాలా? అనే విషయాన్ని మాత్రమే పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అంశాల్లో ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణార్హతే పెద్ద సమస్య అన్నారు. దానికి బదులు ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా అందులో మార్పులు, చేర్పులు చేయలేరు కదా అని ప్రశ్నించారు. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ముందుకెళ్లి మీ సమస్య చెప్పుకోవాలని తెలంగాణకు సీజేఐ సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌ను నిలువరించడానికి సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి మించిన మార్గం లేదనుకుంటే సివిల్ సూట్ దాఖలు చేయాలన్నారు. అవసరమైతే అందులో మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలనూ పార్టీలుగా చేర్చాలని సూచించారు. ప్రాజెక్టు అన్ని పనులనూ నిలిపివేయాలంటూ ఆంధ్రప్రదేశ్‌కు సీడబ్ల్యూసీ చెప్పినా ఆపకపోవడం వల్లే ఆర్టికల్ 32 కింద కోర్టును ఆశ్రయించామని సింఘ్వీ తెలిపారు. తమ రిట్ పిటిషన్‌లో కేంద్రం, సీడబ్ల్యూసీ ప్రతివాదులుగా ఉన్నాయని చెప్పారు. సివిల్ సూట్ దాఖలు చేస్తే రాష్ట్రాలకు సంబంధించిన విషయంలో మమ్మల్ని ఎలా పార్టీ చేశారని కేంద్రం ప్రశ్నించొచ్చని అన్నారు. మధ్యంతర రక్షణ కల్పిస్తే సివిల్ సూట్ వేసే అంశం పరిశీలిస్తామన్నారు. "కేంద్రం వేసిన కమిటీ నిర్ణయాలు, సిఫార్సులు, అనుమతుల కోసం ఎదురుచూడకుండానే ఏపీ ముందుకెళ్లి ప్రజాధనాన్ని వృథా చేసుకుంటే ఎవరేం చేయగలరు అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో అత్యవసరతను దృష్టిలో ఉంచుకొని కమిటీ జోక్యం చేసుకోవచ్చన్నారు. ఈ విషయంలో సూట్ దాఖలు చేయడమే సరైందని ధర్మాసనం భావిస్తున్నట్లైతే ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయకుండా కేసు విచారణను వచ్చే వారానికి వాయిదా వేయాలని సింఘ్వీ కోరారు. ఆలోపు నిర్ణయానికి వస్తామని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. దీంతో కేసు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు సీజేఐ ప్రకటించారు. అదే సమయంలో వివాద పరిష్కారానికి ఇరు రాష్ట్రాలూ మధ్యవర్తిత్వం గురించి ఎందుకు ఆలోచించకూడదని సూచించారు.

# ఆ బంధం వద్దన్నందుకు మహిళను చంపేసిన గ్యాస్ డెలివరీ బాయ్ - ఆపై తానూ

**వివాహేతర సంబంధాన్ని నిరాకరించిందని మహిళను హత్య చేసిన గ్యాస్ డెలివరీ బాయ్**

**నమ్మించి మోసం చేసి గొంతు కోసి హత్య**

**ఫ్యాన్‌కు ఉరి వేసుకుని సోమశేఖర్ మృతి**



ఏడడుగుల బంధం ప్రస్తుతం దినదిన గండంగా మారుతోంది. పెద్దల సమక్షంలో వేద మంత్రాల సాక్షిగా వివాహాలు చేసుకున్న కొందరు అతివలు అయితే, వివాహేతర సంబంధాలు పెట్టుకొని జీవితాలను, ప్రాణాలను పోగొట్టుకుంటున్న వారు మరికొందరు. భర్తను తొలగించడానికి కొందరైతే వెనకాడడం లేదు. డబ్బులు ఇచ్చి మరీ సుపారీ హత్యలు చేయిస్తున్నారు. చివరకు పోలీసులకు చిక్కి కటకటాలపాలవుతున్నారు. అయితే ఈ స్టోరీ దీనికి భిన్నం. తిరుపతిలో దారుణం చోటు చేసుకుంది. వివాహేతర సంబంధాన్ని నిరాకరించిందని ఏకంగా మహిళను హత్య చేశాడు ఓ వ్యక్తి. అంతేకాకుండా తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తిరుపతిలోని కొర్లగుంట మారుతీనగర్‌లో ఈ ఘటన జరిగింది. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం, రేణిగుంట మండలం గుత్తివారిపల్లికి చెందిన సోమశేఖర్ అనే వ్యక్తి తిరుపతిలో గ్యాస్ డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. అయితే గతంలో అతనికి వివాహం జరిగింది. భార్యతో విడిపోయి కొర్లగుంటలోని మారుతీ నగర్‌లో ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే తెలంగాణలో ఖమ్మం జిల్లాకు చెందిన లక్ష్మి కొంతకాలం క్రితం తిరుపతిలోని జీవకోనకు వచ్చారు. అయితే ఆమె భర్త, కుమారుడితో కలిసి అక్కడ నివాసముంటోంది. ఆమె ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ సమోసా దుకాణంలో పని చేస్తోంది. గ్యాస్ డెలివరీ నిమిత్తం ఆ దుకాణం దగ్గరకు వెళ్లే సోమశేఖర్‌తో లక్ష్మికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం వివాహేతర సంబంధంగా మారింది. అయితే లక్ష్మికి అది నచ్చక, ఇటీవల ఈ బంధాన్ని ఆమె నిరాకరించింది. దీంతో ఒక్కసారి చివరిగా మాట్లాడదామని ఆమెను నమ్మించి సోమవారం సోమశేఖర్ ఉండే గదికి లక్ష్మిని పిలిపించుకున్నాడు. అక్కడికి వచ్చిన తర్వాత లక్ష్మిపై విచక్షణారహితంగా చాకుతో దాడి చేశాడు. అనంతరం లక్ష్మి గొంతు కోసి హతమార్చాడు. ఆ తర్వాత ఫ్యాన్‌కు ఉరి వేసుకుని సోమశేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఈ ప్రదేశాల్లో రోడ్డు దాటడమంటే యముడికి ఆహ్వానం పలికినట్లే!

**రోడ్డు దాటుతూ ప్రమాదాల బారిన పాదచారులు**

**పైవంతెనలను విస్మరించిన అధికారులు**

**వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్లడంతో రహదారిలో నిత్యం రోడ్డు ప్రమాదాలు**



హైదరాబాద్-విజయవాడ, ఉప్పల్-వరంగల్, హైదరాబాద్-బెంగళూరు, ముంబయి, కరీంనగర్, నిజామాబాద్, వికారాబాద్, సాగర్ రోడ్డు ఇలా ఒకటేమిటి? జాతీయ రహదారులే కాదు, నగర రహదారులపై కూడా రోడ్డు దాటాలంటే యముడికి ఆహ్వానం పలికినట్లే ఉన్నాయి పరిస్థితులు. నగరంలో చాలా ప్రాంతాల్లో పాదచారుల కోసం కనీసం పైవంతెనలు, అండర్‌పాస్‌లు లేవు. దీంతో రహదారులపై సామాన్యులు రోడ్డు దాటాలంటే భయంతోనే బిక్కచచ్చిపోతున్నారు. ఉదయాన్నే కళాశాలలకు, విధులకు, ఇతర అవసరాల కోసం వెళ్లే వారు తొందరలో ఉరుకుల పరుగులతో వెళ్లి వాహనాల కింద పడి నలిగిపోతున్నారు. కొంతమంది డ్రైవర్లు ర్యాష్ డ్రైవింగ్ చేస్తుంటారు. వారి స్పీడ్ తగ్గించడానికి ఎలాంటి నియంత్రణ చర్యలు లేవు.

**దారేదైనా నరకమే! :** ముంబయి రహదారిలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. నిమ్స్ హాస్పిటర్ వద్ద సిగ్నల్ పడినప్పటికీ వాహనాలు మాత్రం ఆగట్లేదు. నిమ్స్‌కు వచ్చే గ్రామీణ ప్రాంతవాసులు అయోమయానికి గురై, వాహనాల కింద పడుతున్నారు. ఇదే మార్గంలో ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వరంగల్ హైవేలో ఛేనంబర్ చౌరస్తా నుంచి ఉప్పల్ వరకు పాదచారులకు ఇబ్బందికరమే. అలాగే వరంగల్ హైవే పీర్జాదిగూడ వెళ్లే రహదారి వద్ద బస్టాప్. అక్కడ దిగిన ప్రయాణికులు అవతలివైపు వెళ్లాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సిందే. అక్కడి నుంచి అవతలివైపు దాటాలంటే పావుగంట వేచి చూసినా దాటాలంటే గగనమనే చెప్పాలి. బెంగళూరు హైవే, కరీంనగర్, వికారాబాద్ రహదారుల్లో రోడ్డు దాటేందుకు ఎలాంటి సౌకర్యం లేదు.

**వణుకు పుట్టిస్తున్న విజయవాడ హైవే :** నగరంలో విజయవాడ జాతీయ రహదారి నిత్యం బిజీబిజీగా ఉంటుంది. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేవు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు రోడ్డు దాటుతూ వాహనాల కింద పడి నలిగిపోతున్నారు. ఈ నేపథ్యంలో పనామా, భాగ్యలత కాలనీ, హయత్‌నగర్ బస్టాప్, ఓఆర్ఆర్, ఆర్ఎఫ్‌సీ తదితర ప్రాంతాల్లో సిగ్నళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.

**ఇటీవల నగరంలో జరిగిన ఘటనలు :**

వైద్య విద్య అభ్యసిస్తున్న కుమార్తెను ఆమె తండ్రి బస్సెక్కించేందుకు గత నెల 14న హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీ వద్ద ఇద్దరూ రోడ్డు దాటుతున్నారు. అతివేగంగా దూసుకొచ్చిన ఓ కారు ఇరువురిని ఢీకొట్టింది. యువతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఇలాంటి ఘటనలు హైదరాబాద్-విజయవాడ హైవేపై నిత్యకృత్యమయ్యాయి. ఖైరతాబాద్ నుంచి కూకట్‌పల్లి వెళ్లే జాతీయ రహదారి అది. ఇటువైపు ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం వద్ద, అటువైపు విద్యుత్తు సౌధ వద్ద బస్టాపులు ఉన్నాయి. అటు దిగిన వారు ఇటు, ఇటు దిగిన వారు అటు వెళ్లాలంటే నరకమే. గత నవంబరులో ఓ యువకుడు ఇక్కడ రోడ్డు దాటుతూ వాహనం ఢీకొని మృతి చెందాడు. పాదచారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు తప్పనిసరి ఉండాలి. కనీసం కిలోమీటరుకు ఒక పాదచారుల సిగ్నల్ ఉండాలి. ఇలా చేయడం ద్వారా వాహనాల స్పీడ్ తగ్గుతుంది. ముఖ్యమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలి. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి ఘటనల్లో ఎంతో మంది చనిపోతుండగా, క్షతగాత్రుల సంఖ్యకు లెక్కే లేకుండా పోయింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరగడానికి గల కారణాలేంటని చూస్తే రోడ్డును 6 లైన్లుగా విస్తరించడానికి 3 ఏళ్ల క్రితం అధికారులు ముహూర్తం పెట్టారు. కానీ కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లు విభజించి చేపట్టిన పనులు మధ్యలోనే వదిలేశారు. దీంతో ఎల్బీనగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు పూర్తిగా చేపట్టిన పనులతో ప్రయాణికులకు గందరగోళంగా మారింది.

# పచ్చని కోనసీమ నిప్పుల కొలిమిగా

**తరచూ భయపెడుతున్న బ్లోఅవుట్‌లు**

**ఇరుసుమండ బ్లోఅవుట్ ఘటనతో భయకంపితులవుతున్న స్థానికులు**

**కోనసీమ ప్రజల ముందు కదలాడుతున్న గతంలో జరిగిన ఘటనలు**



చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణ, ఉత్పత్తిలో భాగంగా చోటుచేసుకుంటున్న అనూహ్య పరిణామాలు పచ్చని కోనసీమను నిప్పుల కొలిమిగా మారుస్తున్నాయి. ఎక్కడ చిన్న గ్యాస్ లీకేజీ జరిగినా స్థానికుల గుండెలు అదిరిపోతున్నాయి. తాజాగా మలికిపురం మండలం ఇరుసుమండలో జరిగిన బ్లోఅవుట్ స్థానికుల్ని భయకంపితులను చేస్తోంది. గతంలో జరిగిన ఇలాంటి ఘటనలు వారి కళ్ల ముందు కదలాడుతున్నాయి. కోనసీమ జిల్లా ఇరుసుమండలో తాజాగా జరిగిన బ్లోఅవుట్ గతంలో ప్రజల్ని తారెత్తించిన ఇలాంటి అనేక ఘటనలను గుర్తు చేస్తోంది. చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణ, ఉత్పత్తిలో భాగంగా జరుగుతున్న దుర్ఘటనలు జనజీవనాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. రాజోలు మండలం కడలి పరిధి తూర్పుపాలంలోని కొమరాడ-1 డ్రిల్లింగ్ సైట్‌లో 1993 మార్చి 20న బ్లోఅవుట్ జరిగింది. ఆ సమయంలో ఎగజిమ్మిన చమురు స్థానిక కడలి డ్రెయిన్‌లో కలిసి పలుచోట్ల మంటలు అంటుకున్నాయి. వాటి ధాటికి వేలాది కొబ్బరి చెట్లు దగ్ధమయ్యాయి. 26 రోజుల అనంతరం వెల్ కిల్లింగ్ ఆపరేషన్‌తో బావిని శాశ్వతంగా మూసివేశారు. అల్లవరం మండలం దేవరలంకలోని పాశర్లపూడి-19 బావిలో 1995 జనవరి 8న డ్రిల్లింగ్ సమయంలో బ్లోఅవుట్ సంభవించింది. 65 రోజుల పాటు అగ్నికీలలు ఏకబిగిన ఎగసిపడటంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. బ్లోఅవుట్ ప్రివెంటర్‌ని మూసివేసి మంటల్ని అదుపులోకి తెచ్చారు. రావులపాలెం సమీపంలోని దేవరపల్లిలో 1997 ఫిబ్రవరి 19న డ్రిల్లింగ్ సైట్‌లో గ్యాస్ బ్లోఅవుట్ జరిగింది. విపరీతమైన ధ్వనితో గ్యాస్, చమురు చుట్టుపక్కల నివాస ప్రాంతాల వరకు వ్యాపించడంతో అంతా ఆందోళనకు గురయ్యారు. ఫిబ్రవరి 24న బ్లోఅవుట్‌ను అదుపులోకి తెచ్చారు. మామిడికుదురు మండలం నగరంలోని గెయిల్‌కు చెందిన ట్రంక్ లైన్ 2014 జూన్ 27న విస్ఫోటం చెందడంతో 22 మంది మంటల్లో సజీవదహనమయ్యారు. 18 మంది తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఈ దుర్ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. కాట్రేనికోన మండలం ఉప్పూడిలో 2020 ఫిబ్రవరి 2న డ్రిల్లింగ్ సైట్‌లో గ్యాస్ పేలుడు జరిగింది. భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఓఎన్జీసీ నిపుణుల బృందం 3 రోజుల పాటు శ్రమించి పరిస్థితిని అదుపులోకి తెచ్చింది.

**బ్లోఅవుట్ అనగా?**

సహజ వాయువు ఉత్పత్తి అనేది మన అదుపులోనే ఉంటుంది. ఎప్పుడు అయితే అదుపుతప్పి గొట్టాల నుంచి బయటకు వచ్చి వేడికి మండుతుందో దాన్నే బ్లోఅవుట్ అంటారు. సాంకేతికత పెరిగినా ఇంకా సమస్యగానే: గతంలో పాశర్లపూడి వద్ద జరిగిన బ్లోఅవుట్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీన్ని ఆర్పేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. చుట్టుపక్కల ప్రాంతాలు అన్నీ ఎంతో నష్టానికి గురయ్యాయి. దీన్ని ఒక అనుభవంగా తీసుకుని కొన్నింటిని అదుపు చేయడంలో అధికారులు కొంత మేరకు విజయం సాధించారు. టెక్నాలజీ ఎంత పెరిగినా వీటిని పూర్తి స్థాయిలో అదుపు చేయడం నేటికీ సమస్యగానే మారింది. పాశర్లపూడి బ్లోఅవుట్ ఆర్పేందుకు 3 నెలల సమయం పట్టింది. అమెరికా నుంచి నిపుణులు వచ్చి విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆ వేడికి చుట్టుపక్కల చెట్లు సహా పశువులు, మనుషులకు తీవ్ర నష్టం జరిగింది. భయంకర శబ్దాలకు దూరంలో ఉండే అమలాపురం పట్టణంలో కూడా ఇళ్ల కిటికీల తలుపులు కొట్టుకోవడం జరిగింది. ఆ రోజున ప్రకృతి విజృంభణకు బెంబేలెత్తిపోయారని డాక్టర్ సి.వి.సర్వేశ్వరశర్మ, కోనసీమ సైన్స్ పరిషత్తు అధ్యక్షుడు, శాస్త్రవేత్త తెలిపారు.

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!



సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్మాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

### ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట ముందుకు జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వ్మాయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

### నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'


'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

### సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో



ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

### అక్షయ మూర్తి

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

### ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్
### జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ౌ% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ౌ% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

### తేజోమయం ఆదిత్య హృదయం

శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్ములను కలిగించువాడు. రశ్మి%ౌ% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్ముల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ౌ% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.



# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది.

# బాహుబలి బ్యాటరీతో ఒప్పో నుంచి అదిరిపోయే ఫోన్

**భారత మార్కెట్లోకి ఎంట్రీ**

**ఒక్కసారి ఛార్జ్ చేస్తే 40 రోజుల పాటు స్టాండ్‌బై**

**64 నిమిషాల్లోనే ఫుల్ ఛార్జ్ అయ్యేలా 80ఔ సూపర్ ఊక్ టెక్నాలజీ**

**ఐపీ69 రేటింగ్‌తో నీరు, దుమ్ము నుంచి ఫోన్‌కు పూర్తి రక్షణ**

**ప్రారంభ ధర రూ. 21,999.. బ్యాంక్ ఆఫర్లతో అదనపు తగ్గింపు**

స్మార్ట్‌ఫోన్ వాడకం ఎక్కువై ఛార్జింగ్ త్వరగా అయిపోతోందని బాధపడే వారికి ఒప్పో తీపి కబురు అందించింది. ఏకంగా 7,000పాహ్ర బ్యాటరీతో కూడిన తన సరికొత్త స్మార్ట్‌ఫోన్ 'ఒప్పో 6 ప్రో 5+'ని సోమవారం భారత మార్కెట్లో విడుదల చేసింది. భారీ బ్యాటరీతో పాటు వేగవంతమైన ఛార్జింగ్, అత్యాధునిక ఫీచర్లతో మధ్యతరగతి వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ఫోన్‌ను రూపొందించింది. ఈ ఫోన్ ప్రధాన ఆకర్షణ దీని బ్యాటరీ సామర్థ్యం. ఒక్కసారి ఛార్జ్ చేస్తే ఏకంగా 40 రోజుల పాటు స్టాండ్‌బై పవర్‌ను ఇది ఇస్తుందని కంపెనీ పేర్కొంది. అంత పెద్ద బ్యాటరీని వేగంగా ఛార్జ్ చేయడానికి వీలుగా 80ఔ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీనివల్ల కేవలం 64 నిమిషాల్లోనే సున్నా నుంచి వంద శాతం ఛార్జింగ్ పూర్తి చేసుకోవచ్చు.

ఒప్పో6 ప్రో 5+ రెండు స్టోరేజ్ వేరియంట్లలో అందుబాటులో ఉంది

8/128 వేరియంట్ ధర రూ. 21,999

8/256 వేరియంట్ ధర రూ. 23,999

హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ వంటి ప్రముఖ బ్యాంక్ క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేస్తే రూ. 2,000 వరకు తక్షణ తగ్గింపు లభిస్తుంది. అరోరా గోల్డ్, కాపుచినో బ్రౌన్ రంగుల్లో లభించే ఈ ఫోన్ ఇప్పటికే ఒప్పో ఆన్‌లైన్ స్టోర్‌లో విక్రయానికి సిద్ధంగా ఉంది.

అద్భుతమైన ఫీచర్లు

6.75-అంగుళాల డిస్‌ప్లేతో వచ్చే ఈ ఫోన్, 120ఒఙ రిఫ్రెష్ రేట్‌తో గేమింగ్, వీడియో వీక్షణకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్‌సెట్‌తో పనిచేసే ఈ హ్యాండ్‌సెట్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత కలర్-ఓఎస్ 15పై రన్ అవుతుంది. ఫొటోగ్రఫీ కోసం వెనుక వైపు 50వీ‌ా ప్రధాన కెమెరా, సెల్ఫీల కోసం 16వీ‌ా ఫ్రంట్ కెమెరాను అమర్చారు. నీటిలో పడినా లేదా దుమ్ములో ఉన్నా ఫోన్ చెడిపోకుండా ఉండేలా దీనికి ఐపీ69 రేటింగ్ కల్పించడం విశేషం.



# ఇక విమాన చార్జీలకు రెక్కలు.. ఈ నెల 22 నుంచి పెరగనున్న టికెట్ ధరలు

**ప్రయాణికులపై 50% అదనపు భారం**

**ఎకానమీ మినహా మిగతా తరగతులపై**

**మరింత జీఎస్టీ**

**12 శాతం నుంచి 18 శాతానికి**

**చేరుతున్న పన్ను రేటు**

విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం పెరగబోతున్నది మరి. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం పెరగబోతున్నది మరి. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఈ నెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో 4 స్లాబుల పన్ను విధానం స్థానంలో 2 స్లాబులనే సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. 12, 28 శాతం స్లాబులను తొలగించి.. 5, 18 శాతం స్లాబులనే కొనసాగించాలని తీర్మానించినట్టు సమావేశం అనంతరం జీఎస్టీ కౌన్సిల్ చైర్‌పర్సన్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగేఆరోగ్యానికి హానిక ్మైనవి, లగ్జరీ వస్తూత్పత్తులు, సేవలపై గరిష్ఠంగా40శాతంపన్నును నిర్ణయి చినట్టు చెప్పారు. ఆయా వస్తూత్పత్తులు, సేవలపై కొత్త స్లాబుల ప్రకారం మారిన రేట్లు ఈ నెల 22 నుంచిఅమల్లోకివస్తాయని ప్రకటి చారు. ఇదీసంగతి..ఉదాహరణ కు.ఈ నెల24న ప్రయా ణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకున్నారు. అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్‌ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది.



చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ.. 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే.. ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరుసేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు. క్యాన్సిల్ చేసుకుంటే..జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్‌పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత టిక్కెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే.. చెల్లించిన జీఎస్టీ సహా ఆ టిక్కెట్ ధరను విమానయాన కంపెనీ తప్పక ఇచ్చి తీరుతుందన్నారు. విమానయాన రంగానికి దెబ్బజీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కరోనాతో తీవ్రంగా నష్టపోయిన ఏవియేషన్ ఇండస్ట్రీ.. గత కొంతకాలం నుంచే తిరిగి కోలుకుంటున్నదని వారంతా గుర్తుచేస్తున్నారు. అయితే జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చున్న ఆందోళనల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే.. కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.

# వెజ్, నాన్‌వెజ్ థాలీ ధరలు తగ్గినయ్..! క్రిసిల్ రోటీ రైస్ నివేదిక ఏం చెప్పిందంటే..?



వెజ్, నాన్ వెజ్ థాలీ ధరల్లో ఘననీయమైన తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది ఆగస్టు మాసంలో వెజ్ థాలీ ధరల్లో 7 శాతం, నాన్ వెజ్ థాలీ ధరల్లో 8శాతం తగ్గిందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజా రోటీ రైస్ నివేదిక వెల్లడించింది. వెజ్, నాన్ వెజ్ థాలీ ధరల్లో ఘననీయమైన తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది ఆగస్టు మాసంలో వెజ్ థాలీ ధరల్లో 7 శాతం, నాన్ వెజ్ థాలీ ధరల్లో 8శాతం తగ్గిందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజా రోటీ రైస్ నివేదిక వెల్లడించింది. ఉల్లిపాయ,ంగాళాదుంప, పప్పుధాన్యాల ధరలు గణనీయంగా తగ్గడం వల్ల శాఖాహార థాలీ ధరలు తగ్గుముఖం పట్టినట్లుగా నివేదిక పేర్కొంది. బంగాళాదుంపలు 31శాతం, ఉల్లిపాయల ధరలు వరుసగా 37శాతం తగ్గాయి. బంగాళాదుంప ఉత్పత్తి సవాళ్లను ప్రస్తావిస్తూ.. ఏడాది కిందట బంగాళదుంప ఉత్పత్తి 5 నుంచి 7 శాతం తగ్గాయని.. ఫలితంగా ధర పెరిగిందని నివేదిక వెల్లడించింది. ఈ సంవత్సరం ఉత్పత్తి 3 నుంచి 5శాతం పెరుగుతుందని అంచనా. నివేదిక ప్రకారం.. ఈ సంవత్సరం ఉల్లిపాయల వార్షిక ఉత్పత్తిలో 18-20శాతం పెరగడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. పప్పుధాన్యాల ధరలు సంవత్సరానికి 14శాతం తగ్గాయి. గత సంవత్సరంతో పోలిస్తే అధిక ఉత్పత్తి, పెరిగిన స్టాక్ లెవల్స్ కారణంగా ఇది సాధ్యమైందని నివేదిక వెల్లడించింది. పండుగ సీజన్ ప్రారంభంలో డిమాండ్ పెరగడంతో కూరగాయల నూనె ధరలు గత సంవత్సరంతో పోలిస్తే 24శాతం పెరిగాయి. అయితే, ఎల్‌పీజీ సిలిండర్ ధరలు గత సంవత్సరంతో పోలిస్తే 6శాతం పెరిగాయి. ఈ క్రమంలో వెజ్ థాలీ ధరల్లో తగ్గుదల పరిమితంగా ఉందని క్రిసిల్ పేర్కొంది. ఇక మాంసాహార థాలీ ధర తగ్గడానికి కారణం బ్రాయిలర్ చికెన్ ధరలు గత సంవత్సరంతో పోలిస్తే 10శాతం తగ్గమే కారణమని చెప్పింది. నాన్‌వెజ్ థాలీ ధరలో వాటి ధరే 50శాతం వాటా కలిగి ఉందని.. కూరగాయల, పప్పుధాన్యాల ధరలు తగ్గడం కూడా కారణమని నివేదిక తెలిపింది. అయితే, నెలవారీ ప్రాతిపదికన ఆగస్టులో శాఖాహారం, మాంసాహార థాలీ ధరలు వరుసగా 4శాతం, 2శాతం పెరిగాయి. శ్రావణ మాసం ముగింపు తర్వాత డిమాండ్ పెరిగినప్పటికీ.. బ్రాయిలర్స్ సరఫరా ఎక్కువగా ఉండడంతో థాలీ ధరల పెరుగుదల పరిమితంగా ఉందని నివేదిక పేర్కొంది. ఇది నెలవారీ ప్రాతిపదికన ధరల్లో స్థిరత్వం ఉందని చెప్పింది. వినియోగదారుల ధరల సూచిక (%జూ×%).. భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం జూలై 2025లో వార్షిక ప్రాతిపదికన 1.55 శాతానికి తగ్గింది. జూన్ 2017 తర్వాత అత్యల్ప స్థాయికి చేరడం ఇదే తొలిసారి. కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్ (%జఫీ×%) ఆధారంగా ఆహార ద్రవ్యోల్బణం.. జూన్‌లో 1.01 శాతంతో పోలిస్తే జూలైలో - 1.76 శాతానికి తగ్గింది. జనవరి 2019 తర్వాత ఇది అత్యల్ప స్థాయి ఆహార ద్రవ్యోల్బణం. పప్పుధాన్యాలు, ఉత్పత్తులు, కూరగాయలు, తృణధాన్యాలు, గుడ్లు, చక్కెర, స్వీట్లు.. అలాగే రవాణా, కమ్యూనికేషన్ సేవల ధరలలో విస్తృత స్థాయిలో తగ్గుదల కారణంగా ధరలు తగ్గాయి. ఆగస్టు నెలకు రిటైల్ ద్రవ్యోల్బణ డేటా శుక్రవారం విడుదల కానుంది

# పేరు మార్చుకున్న ఓయో కంపెనీ
# ఐపీవో ముంగిట కీలక నిర్ణయం!

ఓయో కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ మాతృ సంస్థ ఒరావెల్ స్టేస్ పేరును ప్రిజంగా మార్చుకుంది. కార్పొరేట్ గుర్తింపులో భాగంగా తమ కంపెనీ పేరును ప్రిజం లైఫ్ గా మార్చామని బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు రితేశ్ అగర్వాల్ ప్రకటించారు. %ేూ% ఎ ఓయో కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ మాతృ సంస్థ ఒరావెల్ స్టేస్ పేరును ప్రిజంగా మార్చుకుంది. కార్పొరేట్ గుర్తింపులో భాగంగా తమ కంపెనీ పేరును ప్రిజం లైఫ్ ( సంక్షిప్తంగా ప్రిజం)గా మార్చామని ఓయో షేర్ హోల్డర్లకు రాసిన లేఖలో బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు రితేశ్ అగర్వాల్ ప్రకటించారు. కాగా, ఓయో పేరు మాత్రం బ్రాండ్‌గా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఐపీవోకు వెళ్లడానికి ముందు ఓయో మాతృసంస్థ తమ పేరును మార్చుకోవడం గమనార్హం. తమ ప్లాట్‌ఫామ్‌కు సంబంధించిన వివిధ బ్రాండ్లను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రిజం ఒక గొడుగులా పనిచేస్తుందని రితేశ్ అగర్వాల్ ఆ లేఖలో పేర్కొన్నారు. మేం సమర్థంగా పనిచేయడానికి, మేం ఎవరో స్పష్టంగా తెలియజేయడానికి ఇది సహాయపడుతుందని తెలిపారు. తమ విభిన్న బ్రాండ్లను ప్రిజం కలుపుతుందని ఆయన వివరించారు. కాగా, ఓయో గ్రూప్ పోర్ట్‌ఫోలియోలో ఓయో, మోటెల్ 6, టౌన్‌హౌస్, సండే, పాలెట్ వంటి బ్రాండ్లు ఉన్నాయి. వెకేషన్ హోమ్స్ విభాగంలో బెల్విల్లా, డాన్ సెంటర్, చెక్ మైగెస్ట్, స్టూడియో ప్రెస్టీజ్ వంటి వివిధ బ్రాండ్లు ఉన్నాయి. ఎక్స్‌టెండెడ్ స్టే విభాగంలో స్టూడియో 6ను నిర్వహిస్తోంది. అమెరికాలో జీ6 హాస్పిటాలిటీ నుంచి కొనుగోలు చేసింది. ఇవన్నీ కూడా ఇప్పుడు ప్రిజం గ్రూప్ కింద పనిచేయనున్నాయి. ప్రిజం పేరునే ఎందుకు పెట్టారు? ఐపీవోకు వెళ్లడానికి ముందు ఓయో మాతృసంస్థ ఒరావెల్ స్టేస్ పేరును మార్చాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు కొత్త పేరును సూచించాలని ప్రపంచవ్యాప్తంగా ఒక పోటీని పెట్టింది. ఇందులో ఆరు వేలకుపైగా సూచనలు వచ్చాయి. వాటి మేరకు ప్రిజం పేరును ఎంపిక చేశారు. ఇక ఓయో కంపెనీని రితేశ్ అగర్వాల్ 2012లో స్థాపించారు. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 35 దేశాల్లో 100 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందిస్తోంది



## ఐటీఆర్ గడువు పొడిగించండి ఆదాయ పన్ను రిటర్నులు




ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల దాఖలుకున్న గడువు వచ్చే వారం ముగియనున్న క్రమంలో దాన్ని పొడిగించాలన్న డిమాండ్లు అంతటా పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఐటీఆర్ దాఖలుకున్న గడువు ఈ నెల (సెప్టెంబర్) 15తో ముగుస్తున్నది. అయితే సాంకేతిక, డాటా సరిపోలని సమస్యలు రిటర్న్స్ దాఖలుదారులను వేధిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గడువును పొడిగించాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ)ను వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులతోపాటు వాణిజ్య, ప్రొఫెషనల్ సంఘాలు కోరుతున్నాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికీ తీసుకెళ్తున్నారు. చివరకు ఐటీ శాఖ పనితీరు, ఏర్పాట్లపై సొంత పార్టీ నేతల నుంచీ మోదీ సర్కారుకు సెగ తగులుతుండటం గమనార్హం. కాగా, ఈ నెల 7 నాటికి కేవలం 4.89 కోట్ల ఐటీఆర్‌లే దాఖలైనట్టు ఆదాయ పన్ను శాఖ పోర్టల్ గణాంకాలు చెప్తున్నాయి. నిజానికి 13.35 కోట్ల మంది వ్యక్తిగత రిజిస్టర్డ్ యూజర్లున్నారు. ఇక వెరిఫై జరిగిన రిటర్నులు 4.63 కోట్లుగానే ఉన్నాయి. వీటిలో 3.35 కోట్ల రిటర్నుల ప్రాసెస్ మాత్రమే జరిగినట్టు అధికారిక లెక్కల్ని చూస్తే అర్థమవుతున్నది. ఇప్పటికే బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ.. ఈ సమస్యలపై సీబీడీటీకి లేఖ రాసింది. ఐటీఆర్ దాఖలుకున్న గడువును పొడిగించాలని డిమాండ్ చేసింది. యాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్ (ఏఐఎస్), ట్యాక్స్‌పేయర్ ఇన్ఫర్మేషన్ సమ్మరీ (టీఐఎస్), ఫామ్ 26ఏఎస్‌లో డాటా మిస్‌మ్యాచ్‌లుంటున్నాయని చార్టర్డ్ అకౌంటెంట్లు, ట్యాక్స్ అడ్వకేట్స్, కన్సల్టెంట్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు

# బైబ్యాక్‌పై 11న ఇన్ఫీ నిర్ణయం దేశీయ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ




ఇన్ఫోసిస్..బైబ్యాక్ ప్రతిపాదనపై ఈ నెల 11న బోర్డు సమావేశమై తుది నిర్ణయం తీసుకోనున్నది. దేశీయ రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్..బైబ్యాక్ ప్రతిపాదనపై ఈ నెల 11న బోర్డు సమావేశమై తుది నిర్ణయం తీసుకోనున్నది. మార్కెట్ నియంత్రణ మండలి సెబీ 2018 నిబంధనలకు లోబడి బైబ్యాక్ ప్రతిపాదనపై ఈ నెల 11న బోర్డు సమావేశమై నిర్ణయం తీసుకోనున్నట్టు బీఎస్‌ఈకి సంస్థ సమాచారం అందించింది. 2022లో సంస్థ రూ.9,300 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తిరిగి కొనుగోలు చేసింది

# ఐపీవోకి ఎల్‌జీ!

కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజాల్లో ఒకటైన ఎల్‌జీ అనుబంధ సంస్థయైన ఎల్‌జీ ఇండియా స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీ అనుమతినిచ్చింది కూడా. ఈ ఐపీవో ద్వారా గరిష్ఠంగా రూ.15 వేల కోట్ల నిధులను సమీకరించాలనుకుంటున్నది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజాల్లో ఒకటైన ఎల్‌జీ అనుబంధ సంస్థయైన ఎల్‌జీ ఇండియా స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీ అనుమతినిచ్చింది కూడా. ఈ ఐపీవో ద్వారా గరిష్ఠంగా రూ.15 వేల కోట్ల నిధులను సమీకరించాలనుకుంటున్నది. దీంతో ఈ ఏడాది వచ్చిన ఐపీవోల్లో ఇదే అతిపెద్దది మార్కెట్లో లిస్ట్ అయిన రెండో అతిపెద్ద కొరియా కంపెనీగా ఎల్‌జీ నిలువనున్నది. మరోవైపు, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటి వరకు 30 సంస్థలు ఐపీవోకి రాగా, మొత్తంగా రూ.60 వేల కోట్ల నిధులను సమీకరించాయి. ఇప్పటి వరకు వచ్చిన అతిపెద్ద ఐపీవోల్లో హెచ్‌డీఈ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్ల నిధులను సేకరించింది. దీంతోపాటు వచ్చేకొన్ని నెలల్లో టాటా క్యాపిటల్ రూ.17,200 కోట్ల నిధులు సమీకరించనుండగా, గ్రోవ్, మీషో, ఫోన్‌పే, బోట్, వీవర్క్ ఇండియా, లెన్స్‌కార్ట్, షాడోఫాక్స్, ఫిజిక్స్ వాలా ఉన్నాయి

# 'భారత్ ట్యాక్సీ'కి భలే గిరాకీ

**రోజుకు 45 వేల మంది కొత్త యూజర్లు!**




దేశీయ రైడ్-హెయిలింగ్ మార్కెట్‌లో ఓలా, ఊబర్ వంటి దిగ్గజ సంస్థలకు గట్టిపోటీ ఇచ్చేందుకు ప్రభుత్వ మద్దతుతో కొత్త క్యాబ్ సర్వీస్ యాప్ వచ్చేసింది. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సహకారంతో ప్రారంభమైన 'భారత్ ట్యాక్సీ' యాప్‌కు వినియోగదారుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే ఈ యాప్‌కు భారీ ఆదరణ దక్కుతుండటం విశేషం. గత రెండు రోజులుగా ప్రతిరోజూ సుమారు 40,000 నుంచి 45,000 మంది కొత్త యూజర్లు ఈ యాప్‌లో రిజిస్టర్ చేసుకుంటున్నారని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో తెలిపింది. ఇప్పటికే మొత్తం రిజిస్టర్డ్ కస్టమర్ల సంఖ్య 4 లక్షలు దాటిందని పేర్కొంది. ప్రస్తుతం ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో 9వ స్థానంలో, యాపిల్ యాప్ స్టోర్‌లో 13వ స్థానంలో ట్రెండ్ అవుతోంది. కేంద్ర మంత్రి అమిత్ షా నేతృత్వంలోని 'ఆత్మనిర్భర్ భారత్', 'సహకార్ సే సమృద్ధి' దార్శనికతలో భాగంగా ఈ యాప్‌ను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పోలీస్ వెరిఫైడ్ డ్రైవర్లు, మెరుగైన భద్రతా ఫీచర్లతో ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యమని తెలిపింది. యాప్‌లో అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించడం, సైరన్ మోగించడం వంటి ఫీచర్లు ఉన్నాయి. అయితే, ప్రారంభ దశలో కొన్ని పరిమితులు కూడా కనిపిస్తున్నాయి. ఛార్జీలు ఎప్పుడూ పోటీ యాప్‌ల కంటే తక్కువగా ఉండటం లేదు. కొన్నిసార్లు ఏసీ, నాన్-ఏసీ క్యాబ్‌లకు ఒకే ధర చూపించడం వంటివి యాప్‌ను ఇంకా మెరుగుపరచాల్సి ఉందని సూచిస్తున్నాయి. డ్రైవర్లను ప్రోత్సహించేందుకు, వారి నుంచి ఎలాంటి కమీషన్ వసూలు చేయబోమని, ప్రయాణికులు చెల్లించిన పూర్తి ఛార్జీని వారే ఉంచుకోవచ్చని 'భారత్ ట్యాక్సీ' ప్రకటించింది. భవిష్యత్తులో విమానాశ్రయాలు, ఇతర రవాణా కేంద్రాల్లో ప్రత్యేక పికప్, డ్రాప్ జోన్‌లను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రణాళికలు రచిస్తోంది.



# లైన్ క్లియర్.. సాయిపల్లవి హిందీ డెబ్యూ సినిమా రిలీజ్‌పై

మూవీ లవర్స్‌కు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ సాయిపల్లవి. ఈ కోలీవుడ్ అమ్మడు తెలుగు, తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఇక హిందీలో కూడా సాయిపల్లవి తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుందని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తోన్న మేరే రహో సినిమాలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు మేకర్స్. తాజాగా కొత్త రిలీజ్ డేట్ ఫైనల్ చేశారన్న వార్త బయటకు వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మేరే రహో చిత్రాన్ని జులై రెండో వారంలో విడుదల చేయబోతున్నారట. రిలీజ్ డేట్‌పై మేకర్స్ రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి సాయిపల్లవి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హిందీ డెబ్యూ మూవీ ఈ ఏడాది సెకండాఫ్‌లో థియేటర్లలో సందడి చేయనుందన్న వార్తను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. 2025లో తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సాయిపల్లవి. ఈ భామ ఖాతాలో మరో మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రామాయణ ఉంది. ఈ మూవీ రెండు పార్టులుగా రాబోతుంది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న మేరే రహో మూవీని సునీల్ పాండే డైరెక్ట్ చేస్తున్నాడు.



# మృణాళ్ ఠాకూర్‌ను హైదరాబాద్ పిలుస్తోందట.. ఇంతకీ ఎందుకో తెలుసా మరి?

టాలీవుడ్ హీరో అడివిశేష్ మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో డెకాయిట్ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. షనీల్ డియో కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. మేకర్స్ ఫైనల్‌గా ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ గురించి క్రేజీ అప్‌డేట్ షేర్ చేసింది మృణాళ్ ఠాకూర్. డెకాయిట్ ఫైనల్ షెడ్యూల్ పూర్తి చేసేందుకు తాను హైదరాబాద్‌కు వెళ్తున్నానని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ పోర్షన్‌తో మృణాళ్ ఠాకూర్‌కు సంబంధించిన పార్ట్ పూర్తి కానుంది. హైదరాబాద్ పిలుస్తోంది.. అంటూ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రకాశ్ రాజ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెకాయిట్ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌పై సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.



# 'వారణాసి' రిలీజ్ డేట్ ఫిక్స్ .. అంతర్జాతీయ వేదికపై అరుదైన రికార్డు దిశగా..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ అడ్వెంచర్ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించబోయే ఈ చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 2027 సమ్మర్‌లో విడుదల చేస్తామని రాజమౌళి అధికారికంగా వెల్లడించగా, తాజాగా ఈ మూవీకి సంబంధించి రిలీజ్ డేట్ దాదాపుగా ఖరారైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం 2027 ఏప్రిల్ 9న 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి రోజున ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తే సినిమాకు మరింత ఆధ్యాత్మిక బలం చేకూరుతుందని టీమ్ భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సినీ వర్గాలు అంటున్నాయి. 'రామాయణం'లోని ఒక కీలక ఘట్టాన్ని ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు రాజమౌళి ఇప్పటికే వెల్లడించారు. ఇందులో మహేష్ బాబు శ్రీరాముడిగా కనిపించనున్నారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన 'రుద్ర' అవతారంలో దర్శనమివ్వగా, ఆ లుక్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. కేవలం టైటిల్ గ్లింప్స్‌తోనే అంతర్జాతీయ స్థాయిలో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రమోషన్లు రిలీజ్‌కు రెండేళ్ల ముందే ఇంటర్నేషనల్ లెవల్‌లో మొదలయ్యాయి. తాజాగా ఈ మూవీ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను పారిస్‌లోని ప్రతిష్టాత్మక 'లే గ్రాండ్ రెక్స్' థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. జనవరి 5న రాత్రి 9 గంటలకు బిగ్ స్క్రీన్‌పై ప్రత్యేక ఫార్మాట్‌లో గ్లింప్స్ ప్రదర్శన జరగనుంది. ఈ ఘనత సాధించిన తొలి ఇండియన్ సినిమాగా 'వారణాసి' చరిత్రలో నిలవనుంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, సృష్టి ఆవిర్భావం నుంచి వారణాసి నగర ప్రాధాన్యత, యజ్ఞ యాగాలు, గుహలు, మణికర్ణిక ఘాట్, చినమస్తా దేవి ఉగ్రరూపం వంటి అంశాలు కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రామాయణంలోని ఒక ప్రధాన ఘట్టాన్ని కథలో మిళితం చేస్తూ, మహేష్ బాబు రుద్రుడిగా, రాముడిగా ద్వంద్వ అవతారాల్లో కనిపించనున్నారన్న టాక్ వినిపిస్తోంది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079 , 7936122101,9951751662,